విలేఖరులు కావలెను

పత్రికా రంగం లో సరికొత్త సంచలనం..
మా జన సముద్రం..
ప్రతి అక్షరం జనం కోసం మా నినాదం..
అనుక్షణం ప్రజా ప్రయోజనమే మరియు
సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగనున్న
మా పత్రిక లో పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్
మరియు తెలంగాణ జిల్లాలు,మండలాల వారీగా
విలేఖరులు కావలెను..సామాజిక స్పృహ,వార్తల
సేకరణ పట్ల మక్కువ.. నిజాయితీ ఇవే మా
విలేఖరులకు ఉండవలసిన ముఖ్య అర్హతలు..!
సంప్రదించండి.. 9494184136

RNI NO:APTEL16151

నిరంతర వార్తా ప్రవాహం

# జనసముద్రం న్యూస్

ప్రతి అక్షరం జనం కోసం

Save Farmers

JANASAMUDRAM.COM

సంపుటి:04 | సంచిక:143 | గురువారం డిసెంబర్ 18 2025 | ఎడిటర్: వేణు గోపాల్ రెడ్డి | పేజీలు:08 | వెల.రూ. 2.00

## ప్రధాని నరేంద్ర మోదీకి అరుదైన గౌరవతం

### ఇథియోపియా దేశ అత్యున్నత పురస్కారం ప్రదానం



భారత ప్రధాని నరేంద్ర మోదీకి ఇథియోపియా దేశ అత్యున్నత పురస్కారం వరించింది. అదిస్ ఇంటర్నేషనల్ కన్వెన్షన్‌లో మంగళవారం జరిగిన ఓ కార్యక్రమంలో ఆ దేశ ప్రధాని డాక్టర్ అబి అహ్మద్ అలీ.. 'ది గ్రేట్ ఆనర్ ఆఫ్ నిషాన్ ఆఫ్ ఇథియోపియా' అవార్డుతో మోదీని సత్కరించారు. ఈ సందర్భంగా ప్రధాని మోదీ స్పందిస్తూ.. భారతీయులందరి తరపునా ఈ అవార్డు స్వీకరిస్తున్నానన్నారు. భారత్-ఇథియోపియా బంధాలను పటిష్ఠం చేసేందుకు సహకరించిన ఎందరో భారతీయులకు ఇది గుర్తింపు అభివర్థించిన మోదీ.. ఆ దేశ ప్రధాని అబీ అహ్మద్ అలీకి కృతజ్ఞతలు తెలిపారు. మోదీ.. తన తొలి ద్వైపాక్షిక పర్యటనలో భాగంగా ఇథియోపియా రాజధాని అదిస్ అబాబా చేరుకున్నారు. అంతకముందు.. విమానాశ్రయంలో ఆయనకు అబీ అహ్మద్ అలీ ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఇరు దేశాల ప్రధానుల మధ్య పరస్పర ప్రయోజనకర విస్తృత స్థాయి ద్వైపాక్షిక చర్చలు జరిగాయి. థియోపియాకు వెళ్లడానికి ముందు జోర్డాన్ దేశంలో పర్యటించారు మోదీ. ఆ దేశ రాజధాని అమ్మాన్‌లో జరిగిన ఓ కార్యక్రమంలో పాల్గొన్నారు. రానున్న ఐదేళ్లలో భారత్-జోర్డాన్ ద్వైపాక్షిక వాణిజ్య బంధాన్ని రెట్టింపు చేసి 500 కోట్ల డాలర్ల స్థాయికి చేరుకునేలా ప్రయత్నం



చేస్తామని ఆశాభావం వ్యక్తం చేశారు. భారతదేశ ఆర్థికాభివృద్ధిలో భాగస్వామ్యం వహించి లబ్ది పొందాలని ఆ దేశ వాణిజ్య సంస్థలను కోరారు మోదీ. ఈ కార్యక్రమంలో ఆ దేశ యువరాజు హుసేన్ సహా వాణిజ్య, పరిశ్రమల శాఖల విభాగాధిపతులు పాల్గొన్నారు.

# ఆందోళనకరంగా రూపాయి పతనం !

రోజురోజుకూ రూపాయి పతనం ఆందోళన కలిగిస్తోంది. అదేపనిగా దిగుముతులు పెంచుకోవడం, ఎగుమతులు తగ్గడం వంటి కారాణాలకు తోడు అంతర్జీతాయ పరిణామాల నేపథ్యంలో రూపాయి దిగజారుతోంది. ప్రపంచ మార్కెట్లో మన వస్తువుల ఉత్పత్తులు పెరిగితేనే మన విదేశీ మారక నిల్వలు పెరగడంతో పాటు, రూపాయి బలపడగలదు. అయితే గత దశాబ్దకాలంతో పోలిస్తే రూపాయి విలువ వందశాతం పడిపోయింది. ఇప్పుడు డాలర్‌తో పోలిస్తే 91 రూపాయలకు చేరింది. ఇది మనకు గుదిబండగా మారినా పెద్దగా స్పందన రావడం లేదు. ఆర్థికవేత్తలు, ప్రభుత్వం దీనిపై సీరియస్‌గా దృష్టి సారించడం లేదా అన్న అనుమానాలు వస్తున్నాయి. ఫారెక్స్ మార్కెట్లో రూపాయి యథేచ్ఛగా దిగజారుతూనే ఉంది. మంగళవారం డాలర్ మారకంలో రూపాయి విలువ మరో 15 పైసలు క్షీణించి ఆల్‌టైమ్ కనిష్ఠ స్థాయి 90.93 వద్ద స్థిరపడింది. అంతకు ముందు ఇంట్రాడేలో 36 పైసలు క్షీణించి జీవితకాల కనిష్ఠ స్థాయి 91.14 వరకు కూడా దిగజారింది. కేవలం 10 ట్రేడింగ్ సెషన్లలోనే డాలర్ మారకం లో రూపాయి 90 నుంచి 91 స్థాయికి పడిపోయింది. కేవలం ఐదు సెషన్లలోనే 1 శాతం మేరకు నష్టపోయింది. డాలర్ బలహీనత, క్రూడాయిల్ ధరల తగ్గుదల సైతం రూపాయి పతనాన్ని నిలువరించలేకపోయాయి. బ్రెంట్ క్రూడాయిల్ బ్యారెల్ ధర 1.54 శాతం దిగజారి 59.63 డాలర్లకు దిగివచ్చింది. ప్రస్తుత పరిస్థితుల్లో ఈ నెలలోనే రూపాయి 92 కన్నా దిగజారవచ్చని ఫారెక్స్ ట్రేడర్లు అంచనా వేస్తున్నారు. అమెరికాతో వాణిజ్య ఒప్పందానికి భారత్ చేసిన కొత్త ప్రతిపాదనలను స్వీకరించేందుకు అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ అంగీకరించలేదన్న వార్తలు రూపాయి మారకాన్ని ప్రభావితం చేశాయని ఫారెక్స్ ట్రేడర్లంటున్నారు.

పేజి 2లో ▶

# హైదరాబాద్‌కు చేరుకున్న రాష్ట్రపతి

### ద్రౌపది ముర్ముకు స్వాగతం పలికిన గవర్నర్, డిప్యూటి సిఎం



శీతాకాల విడిది కోసం రాష్ట్రపతి ద్రౌపది ముర్ము హైదరాబాద్‌కు చేరుకున్నారు. హకీంపేట ఎయిర్‌పోర్టులో తెలంగాణ గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు శ్రీధర్ బాబు, సీతక్క తదితరులు ఆమెకు స్వాగతం పలికారు. రాష్ట్రపతి పర్యటన నేపథ్యంలో హైదరాబాద్ ట్రాఫిక్ పోలీసులు డిసెంబర్ 17 నుంచి 22 వరకు పలు ప్రాంతాల్లో ట్రాఫిక్ ఆంక్షలు విధించారు. పేజి 2లో ▶

# వృద్ధి లక్ష్యాన్ని 17.11 శాతంగా పెట్టుకున్నాం

- 17 వర్టికల్స్‌లో ఫలితాలు సాధిస్తేనే జీఎస్డీపీ పెరుగుదల
- లైవ్ స్టాక్, మాన్యుఫాక్చరింగ్, ఫిషింగ్ తదితర రంగాల్లో ప్రగతి సాధించాలి
- కలెక్టర్ల సదస్సులో సిఎం చంద్రబాబు నాయుడు




అమరావతి,డిసెంబర్17: వ్యవసాయం, ఇండస్ట్రీ, సర్వీస్ సెక్టార్లలో సాధించిన త్రైమాసిక ఫలితాలపై పరీక్షలు రాసిన విద్యార్థిలా ఎదురు చూస్తానని.. దీనికి అనుగుణంగానే అధికారులు పని చేయాలని, లక్ష్యాలను చేరుకోవాలని సిఎం చంద్రబాబు కలెక్టర్లకు సూచనలు చేశారు. గడిచిన రెండు త్రైమాసికాల్లో మెరుగైన ఫలితాలను సాధించగలిగామన్నారు. ఈసారి వృద్ధి లక్ష్యాన్ని 17.11 శాతంగా పెట్టుకున్నామని.. మొత్తం 17 వర్టికల్స్‌లో ఫలితాలు సాధిస్తేనే జీఎస్డీపీ పెరుగుతుందని చెప్పారు. ముఖ్యమంత్రి చంద్రబాబు అధ్యక్షతన 5వ కలెక్టర్ల సమావేశం కొనసాగుతోంది. వివిధ శాఖల పనితీరుపై సీఎం సమీక్ష నిర్వహించారు. ఆయా శాఖలకు చెందిన ప్రగతిపై ఉన్నతాధికారులు ప్రజంటేషన్లు ఇచ్చారు.

పేజి 2లో ▶

## ఏఎన్నార్ కళాశాల విద్యార్థుల స్కాలర్‌షిప్‌లకు రూ.2 కోట్ల విరాళం:




12

## గ్రామస్థాయి సామర్థ్యాల పెంపునకు కృషి: పవన్ సూచన




అమరావతి,డిసెంబర్17(ఆర్ఎన్ఎ): రాష్ట్రాభివృద్ధికి సహకరిస్తున్న కలెక్టర్లు అందరికీ ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ అభినందనలు తెలియజేశారు. 5 వ జిల్లా కలెక్టర్ల సదస్సులో డిప్యూటీ సీఎం మాట్లాడుతూ.. 4 వేల కిలోమీటర్ల మేర గ్రామీణ ప్రాంతాల్లో రోడ్లు వేశామన్నారు.

పేజి 2లో ▶

## సర్పంచ్ ఎన్నికల్లో కాంగ్రెస్‌కు గట్టిగా బుద్ధి

గ్రామపాలన పడకేయడంతో ఓటుతో సమాధానం

తూప్రాన్ మండల సర్పంచ్‌లతో హరీష్ రావు



2లో

దిల్లీ: కేంద్ర హోంమంత్రి అమిత్‌షాతో ఏపీ భాజపా నేతలు భేటీ అయ్యారు. కేంద్రమంత్రి భూపతిరాజు శ్రీనివాసవర్మ,

పేజి 2లో ▶



## కేంద్ర హోంమంత్రి అమిత్‌షాతో ఏపీ భాజపా నేతల భేటీ

## సంక్రాంతికి 16 అదనపు ప్రత్యేక రైళ్లు: దక్షిణ మధ్య రైల్వే



హైదరాబాద్: సంక్రాంతి సందర్భంగా 16 అదనపు ప్రత్యేక రైళ్లు నడుపుతున్నట్లు దక్షిణ మధ్య రైల్వే ప్రకటించింది. సికింద్రాబాద్, వికారాబాద్ నుంచి శ్రీకాకుళం రోడ్‌కు ఈ రైళు వెళ్తాయని పేర్కొంది. జనవరి 9 నుంచి 19 మధ్య ఇవి అందుబాటులో ఉంటాయని తెలిపింది. ఈ మేరకు దక్షిణ మధ్య రైల్వే సీపీఆర్వో శ్రీధర్ ఓ ప్రకటనలో తెలిపారు.

## ఐదుగురు ఎమ్మెల్యేల అనర్హత పిటిషన్లను తోసిపుచ్చిన స్పీకర్



2లో

## డిసెంబర్ 19న మాచర్ల టీడీపీ కార్యాలయంలో జరుగనున్న "ప్రజాదర్బార్"



**జనసముద్రంన్యూస్, మాచర్ల, డిసెంబర్ 17**
ప్రజాసమస్యల పరిష్కార వేదిక "ప్రజా దర్బార్" ఈనెల 19వ తేదీ శుక్రవారం మాచర్ల పట్టణంలోని నెహ్రూనగర్ నందు గల టీడీపీ కార్యాలయంలో ఉదయం 10:30ని.లకు జరుగుతుందని, నియోజకవర్గ ప్రజలు ఈ ప్రజాదర్బార్ కార్యక్రమం లో పాల్గొని వారి సమస్యలను అర్జీ రూపంలో స్వయంగా అందజేయాలని శాసనసభ్యుల వారి కార్యాలయం కోరుతుంది.

## సీసీ రోడ్డు కు భూమిపూజ.



**పుల్లల చెరువు,డిసెంబర్ 18 జనసముద్రం న్యూస్.**
మండలం లోని కవల కుంట్లగ్రామంలోని ప్రధాన రహదారి కి ఎర్రగొండపాలెం నియోజకవర్గ టిడిపి ఇంచార్జి గూడూరి.ఏరీక్షన్ బాబు కొబ్బరికాయకొట్టి భూమి పూజ నిర్వహించారు. చాలా ఏళ్లుగా ఈ రోడ్డు గుండా ప్రయాణించాలంటే తీవ్ర ఇబ్బందిగా మారింది.ఎర్రగొండపాలెం టిడిపి ఇంచార్జి గూడూరి.ఏరీక్షన్ బాబుఈ ఆర్ అండ్ బి రోడ్డు ను సి సి రోడ్లుగా మార్చేందుకు70 లక్షల నిధులను మంజూరు చేయించారు.దశాబ్దాలనాటి ఈ రోడ్డుకు టిడిపి ఇన్చార్జీ ఏరీక్షన్ బాబు వల్ల మోక్షం లభించింది.టిడిపి ఇంచార్జి ఏరీక్షన్ బాబు కృషితో మట్టిరోడ్లన్నీ సీసీ, తారు రోడ్లుగా మారుతున్నాయి.ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## సర్పంచి ఫలితంపై ఘర్షణ.. జగిత్యాల జిల్లాలో గాల్లోకి పోలీసుల కాల్పులు



వెల్గటూర్: జగిత్యాల జిల్లా వెల్గటూర్ మండలం పైడిపల్లిలో పోలీసులు గాల్లోకి కాల్పులు జరిపారు.
సర్పంచి ఫలితం ప్రకటన అనంతరం పైడిపల్లిలో ఇరువర్గాల మధ్య ఘర్షణ చోటుచేసుకుంది. పైడిపల్లి సర్పంచ్‌గా బీఆర్ఎస్ మద్దతుదారు గంగుల మంగ విజయం సాధించారు. భాజపా మద్దతుదారు మమత రీకౌంటింగ్‌కు పట్టుబట్టారు. ఓట్ల లెక్కింపులో అవకతవకలు జరిగాయని ఓడిన అభ్యర్థి మమత ఆందోళనకు దిగారు. దీంతో తీవ్ర ఉద్రిక్తత చోటుచేసుకుంది. ఘర్షణను అదుపులోకి తెచ్చేందుకు పోలీసులు గాల్లోకి కాల్పులు జరిపారు.

## ఏఎన్నార్ కళాశాల విద్యార్థుల స్కాలర్‌షిప్‌లకు రూ.2 కోట్ల విరాళం:

మొదటి పేజీ తరువాయి
గుడివాడ: తన తండ్రి అక్కినేని నాగేశ్వరరావు (ఏఎన్నార్) పెద్దగా చదువుకోకపోయినా వేల మందికి బంగారు భవిష్యత్తు ఇచ్చేందుకు కృషి చేశారని ప్రముఖ సినీనటుడు అక్కినేని నాగార్జున అన్నారు. కృష్ణా? జిల్లా గుడివాడలో ఏఎన్నార్ కళాశాల వజ్రోత్సవ కార్యక్రమంలో హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ బట్టు దేవానంద్, మాజీ ఎంపీ యార్లగడ్డ లక్ష్మీ ప్రసాద్, ఎమ్మెల్యేలు వెనిగండ్ల రాము, వర్ల కుమార్ రాజాతో కలిసి ఆయన పాల్గొన్నారు. కళాశాలలో రూసా భవనాన్ని నాగార్జున ప్రారంభించారు.ఈ సందరరేగా ఆయన మాట్లాడుతూ 1959లో కళాశాలకు ఏఎన్నార్ రూ.లక్ష విరాళం అందించారన్నారు. విద్యార్థుల స్కాలర్‌షిప్‌ల కోసం తమ కుటుంబం తరఫున రూ.2 కోట్ల విరాళం అందిస్తున్నట్లు నాగార్జున ప్రకటించారు. మనుషులు శాశ్వతం కాదని.. మనం చేసే పనులు శాశ్వతమని చెప్పారు. "రైతుబిడ్డ అయిన నాగేశ్వరరావుకు చదువంటే ఎంతో ఇష్టం. సినిమాకు రూ.5వేలు పారితోషకం వచ్చే 1951లో కళాశాలకు రూ.లక్ష విరాళంగా ఇచ్చారు. ఈ కళాశాలలో చదివిన విద్యార్థులు నేడు దేశ, విదేశాల్లో ఎంతో ఉన్నత స్థానాల్లో ఉన్నారు. కళాశాల అభివృద్ధికి స్థానిక ఎమ్మెల్యే వెనిగండ్ల రాము తోడ్పాటు అందించాలి. గుడివాడలో నాపై చూపుతున్న ప్రేమాభిమానాలకు చేతులెత్తి నమస్కరిస్తున్నా" అని నాగార్జున అన్నారు.
జస్టిస్ బట్టు దేవానంద్ మాట్లాడుతూ మహోన్నత ఆలోచనతో ఈ కళాశాల ఏర్పడిందని చెప్పారు. 75 ఏళ్లుగా వేలాది మందికి మంచి భవిష్యత్తును ఇవ్వడమే కాక దేశానికి గొప్ప పౌరులను అందించిందన్నారు. ఈ కళాశాలలో చదివిన నేను.. హైకోర్టు న్యాయమూర్తి స్థాయికి ఎదిగానని చెప్పారు. అనంతరం నాగార్జునను ఎమ్మెల్యే వెనిగండ్ల రాము సత్కరించారు. నాగార్జున రాకతో విద్యార్థులు కేరింతలు కొట్టారు.

# ఆందోళనకరంగా రూపాయి పతనం !

మొదటి పేజీ తరువాయి
సరికొత్త ప్రతిపాదనలను భారత్ ఖరారు చేసే వరకు డీల్ నిలిచిపోయినట్టే అన్న భయాలు సెంటిమెంట్‌ను దెబ్బతీశాయి. మరోపక్క రూపాయి పతనాన్ని నిలువరించేందుకు ఆర్‌బీఐ జోక్యం చేసుకోకపోవడం వల్ల విదేశీ పోర్ట్‌ఫోలియో ఇన్వెస్టర్లు నిధులు ఉపసంహరించడం మూలిగే నక్కపై తాటిపండు పడ్డట్టయింది.ఇదిలా ఉండగా 2027 జూన్ నాటికి రూపాయి 92-94 స్థాయికి దిగజారవచ్చని యాక్సిస్ బ్యాంక్ చీఫ్ ఎకనామిస్ట్ నీలకంఠ్ మిశ్రా అంచనా వేస్తున్నారు. అయితే రూపాయి ఎంత దిగజారినా మనం భయపడాల్సిందేమీ లేదన్నది ఆయన అభిప్రాయంగా ఉంది. మనం 68,500-69,000 కోట్ల డాలర్ల భారీ విదేశీ మారకపు నిల్వలతో అత్యంత శక్తివంతంగా ఉన్నామని ఆయన అన్నారు. ఈ ఏడాది డిసెంబరు 3వ తేదీ వరకు రూపాయి విలువ 5.1 క్షీణించిందని కేంద్రమంత్రి పంకజ్ వెల్లడించారు. రూపాయి విలువ ఇంతగా పడిపోవడానికి వాణిజ్య లోటే కారణమని ప్రభుత్వం చెబుతోంది. రూపాయి నిరంతర పతనం అంశాన్ని కొందరు సభ్యులు రాజ్యసభలో ప్రస్తావించగా ఆర్థిక శాఖ సహాయ మంత్రి పంకజ్ చౌదరి ఈ ప్రకటన చేశారు. ఈ ఏడాది రూపాయి విలువను వాణిజ్య లోటు, అమెరికాతో వాణిజ్య ఒప్పందం ప్రభావితం చేశాయని మంత్రి చెప్పారు. రూపాయి విలువ క్షీణత వల్ల ఎగుమతి రంగం పోటీ సామర్థ్యం పెరుగుతుందని ఆయన అన్నారు. ఇదే సమయంలో దిగుమతుల విలువ పెరగవచ్చని కూడా ఆయన అంగీకరించారు. రూపాయి విలువను మార్కెట్ నిర్ణయిస్తుందని, దానికి ఎలాంటి లక్ష్యాన్ని నిర్దేశించలేదని మంత్రి స్పష్టం చేశారు. అయితే రూపాయి కదలికలను ఆర్‌బీఐ నిరంతరం ట్రాక్ చేస్తున్నదని, ఆటుపోట్లు తీవ్రంగా ఉంటే అవసరమైన మేరకు జోక్యం చేసుకుంటుందని ఆయన చెప్పారు. అయితే డాలర్‌తో పోలిస్తే రూపాయి మారకపు విలువ మరింత క్షీణించే అవకాశం ఉందని, అయితే దీనిపై ఆందోళన చెందాల్సిన అవసరం లేదని కొందరు వాదిస్తున్నారు. ఫార్వర్డ్స్ మార్కెట్‌లో ఆర్‌బీఐ జోక్యం వల్ల సమస్య వస్తోందని, ఇంతకు ముందు రూపాయిని ఒక స్థాయికి కట్టడి చేయడం ఒక తప్పిదమని పేర్కొన్నారు. గతంలో చేసిన తప్పిదాలు ఇప్పటికీ వెంటాడుతున్నాయని తెలిపారు. ఇకపోతే ఇటీవలి కాలంలో అమెరికా తనకు గిట్టని దేశాలపై డాలర్‌తో బాదుతోంది. రష్యా, ఇరాన్, వెనెజువెలా దేశాలపై ఆర్థిక ఆంక్షలు విధించింది. డాలర్లు చిక్కకుండా చేసి, వాటి వ్యాపారాన్ని దెబ్బతీసింది. ఆ దేశాలను ప్రపంచ వాణిజ్యం నుంచి బయటికి పంపడానికి ఇదంతా చేసింది. రేపు తమకూ ఇలాంటి పరిస్థితే తలెత్తితే ఎలాగని ఇతర దేశాల్లో ఆందోళనతో కూడిన అనుమానం మొదలైంది. ఫలితంగా, డాలర్ మీద ఆధారపడటం తగ్గించి కొత్త మార్గాల్లో వాణిజ్యం చేసే ప్రయత్నం ఊపందుకొంటోంది. రష్యా కూడా చైనా, భారత్, కొన్ని ఆఫ్రికన్ దేశాల కరెన్సీలు, రూబుళ్లలో వ్యాపారం చేస్తోంది. భారత్ 30 దేశాలతో రూపాయితో జమలు, చెల్లింపులకు ఖాతాలు తెరచింది. అయితే రష్యాకు భారత్ చేసే ఎగుమతులకన్నా దిగుమతులే ఎక్కువ కావడంతో మన రూపాయలు రష్యన్ బ్యాంకుల్లో పేరుకుపోతున్నాయి. రష్యా భారత్ నుంచి ఎక్కువ దిగుమతులు చేసుకుంటే అవి ఖర్చయ్యేవి. కాకపోతే, ఆ రూపాయలతో భారత్‌లో పెట్టుబడులు పెట్టే అవకాశం ఉండటంతో, ఆ దిశగా ప్రయత్నాలు జరుగుతున్నాయి. భారత్ ఇతర దేశాలతో రూపాయలు, స్థానిక కరెన్సీల్లో వ్యాపారం మొదలుపెట్టింది. సింగపూర్, యుఏఈ, నేపాల్, భూటాన్‌లలో యూపీఐ చెల్లింపులు ఊపందుకుంటున్నాయి. ఒక్కసారిగా డాలర్లకు దూరం జరిగితే చమురు, ఇతర దిగుమతుల ధరలు పెరిగిపోయి సామాన్యులు ద్రవ్యోల్బణం బారిన పడతారు. అందుకే డాలర్ ఆధిపత్యాన్ని క్రమక్రమంగా వదిలించుకోవాలని ప్రపంచ దేశాలు చూస్తున్నాయి.ఈ క్రమంలో భారత్ కూడా బలమైన వాణిజ్యం దిశగా అడుగులు వేయాల్సి ఉంది. అంతకుముందే రూపాయిని బలోపేతం చేసుకుంటే మంచిది. ప్రపంచంలో ఇప్పటికీ 47శాతం లావాదేవీలకు డాలర్లనే ఉపయోగిస్తున్నారు. అందుకని, మరికొంత కాలం డాలర్ ఆధిపత్యం కొనసాగవచ్చు. ఆ తరవాత కూడా డాలర్ స్థానాన్ని ఏ ఒక్క దేశ కరెన్సీ ఆక్రమించకపోవచ్చు. స్థానిక కరెన్సీలు, డిజిటల్ కరెన్సీలు, బంగారం వాడకం పెరగవచ్చు.

## సర్పంచ్ ఎన్నికల్లో కాంగ్రెస్‌కు గట్టిగా బుద్ధి

మొదటి పేజీ తరువాయి
గ్రామ పంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్‌కు దిమ్మతిరిగే ఫలితాలు వచ్చాయని.. రేవంత్ రెడ్డికి మైండ్ బ్లాక్ అయిందని మాజీ మంత్రి హరీష్ రావు అన్నారు. పల్లె ప్రకృతి వనాలు, డంపు యార్డులు అన్నీ మూలకు పడ్డాయని తెలిపారు. అభివృద్ధి పూర్తిగా కుంటుపడిందని.. ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి తగిన బుద్ధి చెప్పారని అన్నారు.బుధవారం నాడు గజ్వేల్ నియోజకవర్గం తూప్రాన్ మండలనికి చెందిన పలువురు సర్పంచ్‌లను హరీష్ అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి దిమ్మతిరిగే ఫలితాలు వచ్చాయని... ప్రజల తీర్పు చూసి కాంగ్రెస్ నాయకులకు షాక్ తగిలిందన్నారు. మొదటి దఫా ఫలితాలు చూసి షాక్ అయ్యారని.. రెండో దఫా ఫలితాలు చూసి మైండ్ బ్లాక్ అయ్యిందంటూ కామెంట్స్ చేశారు. ఇక ఈ రాత్రి వచ్చే మూడో దశ ఫలితాలు కూడా కాంగ్రెస్ పార్టీనీ నిరాశపరచక తప్పదని అన్నారు. ఈ ఓటమి భయంతోనే ఇప్పుడు డబ్బు సంచులు పట్టుకొని హైదరాబాద్ నుంచి బయలుదేరారని తెలిపారు. పోలీసులను అడ్డుపెట్టుకొని అధికార దుర్వినియోగానికి పాల్పడుతూ బీఆర్ఎస్ కార్యకర్తలపై దాడులు చేస్తున్నారని మండిపడ్డారు. నాడు ఢిల్లీలో అవార్డులు ఇస్తే తెలంగాణ పల్లెల పేర్లు లేకుండా జాబితా ఉండేది కాదని.. కానీ రేవంత్ రెడ్డి అధికారంలోకి వచ్చిన ఈ రెండేళ్లలో తెలంగాణకు ఒక్క అవార్డు కూడా రాలేదని అన్నారు. పల్లెలు అపరిశుభ్రంగా మారాయని... కనీసం కేసీఆర్ కొనిచ్చిన ట్రాక్టర్లలో డీజిల్ పోసే పరిస్థితి కూడా ఈ ప్రభుత్వానికి లేదని దుయ్యబట్టారు. నాడు కేసీఆర్ ప్రతి నెలా పల్లెలకు నిధులు విడుదల చేసేవారని.. కానీ రేవంత్ రెడ్డి వచ్చాక రాష్ట్ర ప్రభుత్వ నిధులు, కేంద్ర ప్రభుత్వ నిధులు బంద్ అయ్యాయన్నారు. బీఆర్ఎస్ కార్యకర్తల జోలికి వస్తే సహించేది లేదని కాంగ్రెస్ నాయకులను మాజీ మంత్రి హెచ్చరించారు. దాడులు మానుకోకపోతే తీవ్ర పరిణామాలు ఉంటాయన్నారు.బిఆర్ఎస్‌లో గెలిచిన వారిని బలవంతంగా పార్టీలో చేర్చుకోవాలని చూసినా కుదరదన్నారు. ఎందుకంటే బీఆర్ఎస్ కార్యకర్తలు ఉద్యమకారులని గుర్తుంచుకోవాలని..వారు బెదిరింపులకు లొంగరని స్పష్టం చేశారు. దేశం వన్ నేషన్ వన్ ఎలక్షన్ దిశగా వెళ్తోందని.. బహుశా మరో ఆరు నెలల్లోనో ఏడాదిలోనో ఎన్నికలు రావచ్చని చెప్పుకొచ్చారు. రెండేళ్లలో కచ్చితంగా మళ్ళీ వచ్చేది బీఆర్ఎస్ ప్రభుత్వమే అని... మళ్ళీ కేసీఆర్ ముఖ్యమంత్రి అవుతారని ధీమా వ్యక్తం చేశారు. గెలిచిన సర్పంచులంతా ధైర్యంగా ఉండాలని.. మళ్ళీ గ్రామాలకు మంచి రోజులు వస్తాయని... అభివృద్ధి పథంలో గ్రామాలన్నీ ప్రయాణిస్తాయని మాజీ మంత్రి హరీష్ రావు పేర్కొన్నారు.

## ఐదుగురు ఎమ్మెల్యేల అనర్హత పిటిషన్లను తోసిపుచ్చిన స్పీకర్

మొదటి పేజీ తరువాయి
హైదరాబాద్: ఎమ్మెల్యేల అనర్హత వ్యవహారంలో దాఖలైన పిటిషన్లపై తెలంగాణ స్పీకర్ ప్రసాద్‌కుమార్ తీర్పు వెలువరించారు. తెల్లం వెంకట్రావు, బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి, గూడెం మహిపాల్‌రెడ్డి, ప్రకాశ్‌గౌడ్, అరికెపూడి గాంధీపై దాఖలైన అనర్హత పిటిషన్లను కొట్టి వేస్తూ కీలక నిర్ణయం తీసుకున్నారు. ఐదుగురు ఎమ్మెల్యేలు పార్టీ మారినట్టు ఆధారాలు చూపలేకపోయారని తీర్పులో పేర్కొన్నారు. అనర్హత వేటుకు తగిన ఆధారాలు లేవని, సాంకేతికంగా ఆ ఐదుగురు ఎమ్మెల్యేలు భారత రాష్ట్ర సమితిలోనే ఉన్నట్టు స్పష్టం చేశారు.
మొత్తం 10 మంది ఎమ్మెల్యేలపై అనర్హత పిటిషన్లు దాఖలు చేయగా.. ఎనిమిది మందికి సంబంధించి విచారణ పూర్తి చేశారు. దానం నాగేందర్, కడియం శ్రీహరిపై దాఖలైన పిటిషన్లకు సంబంధించిన విచారణ ఇంకా పూర్తి కాలేదు. అనర్హత పిటిషన్లపై సభాపతి త్వరగా నిర్ణయం తీసుకునేలా ఆదేశాలు ఇవ్వాలని కోరుతూ భారత రాష్ట్ర సమితి సుప్రీంకోర్టులో దాఖలు చేసిన పిటిషన్ పై ఈనెల 19న మరోమారు విచారణ జరగనుంది. ఎనిమిది మందికి సంబంధించి విచారణ పూర్తి చేసిన సభాపతి.. ఇవాళ ఐదుగురికి సంబంధించి తీర్పు ఇచ్చారు. పోచారం శ్రీనివాస్‌రెడ్డి, కాలే యాదయ్య, సంజయ్ కుమార్‌కు సంబంధించి గురువారం తీర్పు వెలువడనుంది.

## హైదరాబాద్‌కు చేరుకున్న రాష్ట్రపతి

మొదటి పేజీ తరువాయి
హకీంపేట, అల్వాల్, బొలారం, తిరుమలగిరి, కార్ఖానా ప్రాంతాల్లో వాహనాల డైవర్షన్ కొనసాగుతుంది. రాష్ట్రపతి పర్యటన ముగిసే వరకు డ్రోన్లు, పారా గ్లైడర్స్, మైక్రోలైట్ ఎయిర్‌క్రాఫ్ట్ ఎగురవేతపై నిషేధం. 18న సికింద్రాబాద్ లోని రాష్ట్రపతి నిలయంలో ఆమె విశ్రాంతి తీసుకుంటారు. 19న రామోజీ ఫిలిమ్ సిటీలో నిర్వహించే ప్రత్యేక కార్యక్రమాలకు హాజరవుతారు. పలు అభివృద్ధి శంకుస్థాపన ప్రారంభోత్సవాలు చేస్తారు. 20న గచ్చిబౌలిలో బ్రహ్మకుమారీస్ శాంతి సరోవర్ సంస్థ నిర్వహిస్తున్న కార్యక్రమాల్లో పాల్గొంటారు. 21న రాష్ట్రపతి నిలయంలో ప్రముఖుల కోసం 'ఎట్ హోమ్', పౌరుల భేటీ లో పాల్గొంటారు. 22న సాయంత్రం ప్రత్యేక విమానంలో తిరిగి ఢిల్లీకి బయలుదేరుతారు.

## వృద్ధి లక్ష్యాన్ని 17.11 శాతంగా పెట్టుకున్నాం

మొదటి పేజీ తరువాయి
ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ..లైవ్ స్టాక్, మాన్యుఫాక్చరింగ్, ఫిషింగ్ సహా వేర్వేరు రంగాల్లో ఈ ప్రగతిని సాధించాలని కలెక్టర్లకు తెలియజేశారు. వ్యవసాయ రంగం ఎప్పుడూ డిమాండ్ డ్రివెన్‌గా ఉండాలన్నారు. జీఎస్డీపీ సాధనలో ప్రణాళిక అత్యంత కీలకమని... జిల్లా స్థాయిలో పక్కా ప్రణాళికలను రూపొందించుకోవాలని సూచించారు. అందుకే అభివృద్ధి వికేంద్రీకరణ ద్వారా కొన్ని ప్రాంతాలకు చేయూత ఇస్తున్నామని చెప్పారు. ప్రతీ యూనిట్, ప్రతీ శాఖలో సామర్థ్యాలను పెంచేందుకు ప్రయత్నిస్తున్నా మన్నారు. వచ్చే కలెక్టర్ల సదస్సుకు ప్రగతిలో, కలెక్టర్లు, ఉన్నతాధికారుల పనితీరులో క్వాంటం ఇంప్రూవ్మెంట్ కనిపించాలని తెలిపారు. పశుగ్రాసం పెంచే అంశంపై డ్వాక్రా మహిళలను భాగస్వామ్యం చేయలని అన్నారు. గతంలో తెలంగాణతో పోటా పోటీగా ఉండేవాళ్లమని.. గత ప్రభుత్వం అవలంభించిన తప్పుడు విధానాల వల్ల ఏపీ దక్షిణ భారతదేశంలో చివరి స్థానానికి చేరిందన్నారు. దీన్ని తిరిగి గేరప్ చేయాలని.. అగ్ర స్థానానికి చేరాలని చెప్పుకొచ్చారు. 2024 తర్వాత జీఎస్డీపీ కాస్తంత మెరుగైందన్నారు. వ్యవసాయ రంగంపై బాగా ఫోకస్ పెట్టాలని తెలిపారు. వ్యవసాయ రంగంలో ఎంత చేస్తున్నా... ఇంకా మిగిలే ఉంటుందని అన్నారు. మార్కెటింగ్ ఇంటెలిజెన్స్ బలోపేతం చేయాలని సీఎం తెలిపారు. జాతీయ, అంతర్జాతీయ మార్కెట్లకు మన ఉత్పత్తులను పంపేలా చేయగలిగితే వ్యవసాయ రంగం సుస్థిరత సాధిస్తుందని చెప్పారు. అంతర్జాతీయ స్థాయిలో వ్యవసాయ, ఉద్యాన ఉత్పత్తులను ఎగుమతి చేసే స్థాయిలో పంటలు పండించాలని అన్నారు. ఉద్యాన రంగంలో కూడా భారీ ఎత్తున పెట్టుబడులు రావాల్సిన అవసరం ఉందని సీఎం వెల్లడించారు. బీ ఖరీఫ్ రబీ మూడు సీజన్లు స్వల్ప కాలిక, ఐదేళ్ల కాలానికి మధ్య, 10 -15 ఏళ్లకు దీర్ఘకాలిక ప్రణాళికల్ని తయారు చేసుకోవాలని ఆదేశించారు. డిమాండ్ డ్రివెన్ పంటలు, వాటర్ సెక్యూరిటీ, ఫుడ్ ప్రాసెసింగ్, అగ్రిటెక్ లాంటి పదిసూత్రాలను ఇంటిగ్రేట్ చేసుకోవాలన్నారు. హార్టికల్చర్ విషయంలో ఏపీ నెంబర్ 1 ఉన్నామన్నారు. రాయలసీమ, ఉత్తరాంధ్ర జిల్లాల్లో పూర్వోదయ కింద అభివృద్ధి ప్రణాళికలు చేస్తున్నామని అన్నారు. 2047కు ఆంధ్రప్రదేశ్ అగ్రస్థానంలో నిలిచేలా ప్రతీ ఒక్కరూ కృషి చేయాలని సూచించారు. ఏ ఒక్కరు వెనుకపడినా లక్ష్యాలను చేరుకోవటం కష్టతరం అవుతుందని తెలిపారు. గేట్స్ ఫౌండేషన్, అగ్రివాచ్ లాంటి సంస్థల సేవలను వినియోగించుకుని రైతులకు లాభసాటిగా ఉండేలా చర్యలు తీసుకోవాని సమావేశంలో వెల్లడించారు.దేశీయంగా, అంతర్జాతీయ మార్కెట్లకు పంపేలా చర్యలు ఉండాలన్నారు. 60-70 వేల కోట్ల ప్రైవేటు పెట్టుబడులు కూడా ఈ ఉద్యాన పంటల రంగంలో రావాల్సిన అవసరం ఉందని చెప్పారు. నాణ్యమైన ఉత్పత్తులను పండించేలా రైతులకు అవగాహన చైతన్యం కల్పించాలని అన్నారు. సేవల రంగంలో పర్యాటకం కూడా కీలకమని స్పష్టం చేశారు. బాపట్లలోని సూర్యలంక లాంటి బీచ్‌ల వద్ద ప్రముఖ బ్రాండ్లు వచ్చేలా చూడాలని కలెక్టర్లకు సీఎం
చంద్రబాబు దిశానిర్దేశర చేశారు. విశాఖ భాగస్వామ్య సదస్సులో చేసుకున్న ఒప్పందాలను గ్రౌండ్ చేసుకునేలా భూ కేటాయింపులు చేసుకోవాలని మంత్రి లోకేష్ అన్నారు. సంబంధిత ప్రభుత్వ శాఖల అధికారులు దీనిపై దృష్టి పెట్టాలన్నారు. ఐటీ, పరిశ్రమలు, ఎంఎస్ఎంఈ మంత్రులంతా దీనిపై ప్రత్యేక దృష్టితో ఉన్నామని మంత్రి లోకేష్ పేర్కొన్నారు.

## గ్రామస్థాయి సామర్థ్యాల పెంపునకు కృషి: పవన్ సూచన

మొదటి పేజీ తరువాయి
1.20 లక్షల ఫాం పాండ్స్ తవ్వి లక్ష్యాలను చేరుకున్నామన్నారు. రూ. 4,330 కోట్ల మేర నిధులను వేతనాలుగా నరేగా నుంచి చెల్లించామని.. గ్రామ పంచాయితీల్లో రెవెన్యూ ఆర్జనపై కూడా దృష్టి సారించామని చెప్పారు.గ్రామీణ స్థాయిలో పాలనా సామర్ధ్యాల పెంపు కోసం కృషి చేయాలని సూచించారు. మారుమూల గిరిజన గ్రామాల అభివృద్ధిపైనా కలెక్టర్లు దృష్టి పెట్టాలని అన్నారు. కేంద్ర పథకాల అమలులో వంద శాతం ఫలితాలు సాధించిన అల్లూరి, పార్వతీపురం మన్యం జిల్లాల కలెక్టర్లను ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ అభినందించారు.


## కేంద్ర హోంమంత్రి అమిత్‌షాతో ఏపీ భాజపా నేతల భేటీ

మొదటి పేజీ తరువాయి
పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్, రాష్ట్ర మంత్రి సత్యకుమార్ యాదవ్ ఆయన్ను కలిశారు. సుమారు 20 నిమిషాల పాటు ఈ సమావేశం జరిగింది. ఏపీలో ప్రభుత్వ కార్యక్రమాల అమలు, అటల్ సందేశ్ యాత్ర వివరాలను నేతలు.. అమిత్‌షా దృష్టికి తీసుకెళ్లారు. యాత్రలో తెదేపా, జనసేన నేతలు పాల్గొంటున్న విషయాన్ని తెలపగా.. మంచి పరిణామం అని ఆయన కితాబిచ్చినట్లు నేతలు తెలిపారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితిపై వివరాలను భాజపా నేతలు అమిత్‌షాకు అందజేశారు.

# భద్రాచలం రామాలయంలో ఆస్థాన పురోహితుని (వశిష్టుని) పోస్ట్ అవసరం లేదని లిఖితపూర్వకంగా తెలిపిన వైదిక కమిటీని రద్దు చేయండి.

**●గాయత్రి బ్రాహ్మణ సేవా సంఘం & భద్రాద్రి బ్రాహ్మణ పురోహిత సంఘం డిమాండ్.**

జన సముద్రం న్యూస్ డిసెంబర్ 17 బ్యూరో చీఫ్ టెంపుల్ టౌన్ భద్రాచలం.



భద్రాచలంరామాలయంలో వశిష్ట సమానమైన ఆస్థాన పురో హిత పోస్టు భక్త రామదాసు గారి కాలంనుండి అత్యంత ప్రాధాన్యమైనదిగా ఆనవాయతీగా నియమించ బడుతున్నది. ఆ పోస్టు లోబాధ్యతలు నిర్వర్తిస్తున్న శ్రీవెంకటేశ్వర అవధాని 20 22 జూన్ నెలలో రిటైర్ అయినారు. భద్రాచలంరామాలయంలో సుప్రభాతంతో పూజా కైంకర్యాలు ప్రారంభించి శ్రీసీతారామచంద్ర మహాప్రభువు వారికి ఆస్థాన పురోహితులు పంచాంగ శ్రవణము వినిపిస్తారు. తద్వారా భక్తులు, స్థానిక ప్రజలు పంచాంగ శ్రవణం ద్వారా ఆనాటి విశేషాలను తెలుసుకొని తమ నిత్య కృత్యములు ప్రారంభించుకోవడం అనాదిగా ఆనవాయతీగా వస్తోంది. యాదగిరి గుట్ట దేవస్థానంలో కూడా ఆస్థాన పురోహితులు రిటైర్ అవుతున్న విషయం ముందుగానే గ్రహించిన అక్కడి అధికారులు ఒక నెల ముందుగానే ఆస్థాన పురోహితుని నియామకం జరిపారు. ఆస్థాన పురోహితులు పదవీ విరమణ చేసి మూడేళ్లు దాటి పోతున్నప్పటికీ, వైదిక కమిటీ లో ఉన్న ఇద్దరు ముగ్గురు వ్యక్తిగత స్వార్థం వల్ల రామాలయంలో అత్యంత ప్రాధాన్యమైన ఆస్థాన పురోహితుని పోస్టు నియామకం జరగలేదు. ఈవిషయం గుర్తించిన బ్రాహ్మణ సంఘాలు, పౌరోహిత సంఘాలు రాష్ట్ర ప్రభుత్వానికి, దేవాదాయ శాఖకు, రామాలయం కార్యనిర్వాహణాధికారికి ఆస్థాన పురోహితుని నియామకం వెంటనే జరపమని అనేకమార్లు విజ్ఞప్తులు చేయడం కూడా జరిగింది. కొన్ని దుష్ట శక్తుల ప్రభావం వల్ల నియామకం జరగలేదు. ఈమధ్య శ్రీ సీతారామచంద్ర స్వామి వారి దేవస్థానం వారు మత సంబంధమైన 20కి పైగా పోస్టులు నియామకం జరుగుతున్నట్లు పత్రికల ద్వారా తెలియజేయడం జరిగింది. ఈసందర్భంలో కూడా బ్రాహ్మణ ద్వేషులైనఒకరిద్దరి వైదిక కమిటీ వారి సలహాతో మత సంబంధమైన పోస్టుల నియామకంలో అత్యంతప్రధాన్యమైన ఆస్థానపురోహితుని పోస్టు నియామకంగురించి ప్రకటించలేదని తెలుస్తోంది. వైదిక కమిటీ వ్రాతపూర్వకసలహాతో ఆస్థాన పురోహితుని పోస్టున నియామకం గురించి పత్రికా ప్రకటనలో ప్రస్తావించలేదని రామాలయం ఎ.ఈ.ఓ భవాని రామక ృష? తెలిపారు. భద్రాచలంశ్రీ సీతారామచంద్ర మహాప్రభువారి ఆస్థానంలో వశిష్ట సమానమైనవందల సంవత్సరాలుగా నియామకం జరుపుతున్న ఆస్థాన పురోహితుని పోస్ట్ ను తొలగించుటకు కుట్రలు చేసిన వారిపై వెంటనే చర్యలు తీసుకుని వారిని ఆ పదవుల నుండి తొలగించాలని, రామాలయంలో ఆస్థానపురోహితుని వెంటనే నియమించాలనిగాయత్రీ బ్రాహ్మణ సేవా సంఘం రాష్ట్ర అధ్యక్షులు, భద్రాద్రి బ్రాహ్మణ పురోహితసంఘంఅధ్యక్షులు రామావఝుల. రవికుమార్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

# ఆర్యవైశ్య వ్యాపార సీనియర్ సిటిజన్ అఖిలపక్ష రాజకీయ పార్టీల తో రౌండ్ టేబుల్ సమావేశం.

**●మహాత్మా గాంధీజీ ఒక రాజకీయ పార్టీ నేత కాదు ఈ భారతదేశం యొక్క జాతిపిత ప్రపంచానికి శాంతి అహింస సిద్ధాంతాలకు రూపకర్త**

**పోత్నక్**

జన సముద్రం న్యూస్ యాదాద్రి భువనగిరి జిల్లా:





కేంద్ర ప్రభుత్వం మహాత్మ గాంధీజీ జాతీయ ఉపాధి హామీ పథకం పేరును మార్చి ప్రధానమంత్రి మోడీ వికసిత్ భారత్ రోజువారి యోజన గా పేరు పెడుతూ పార్లమెంటులో బిల్లును ప్రవేశపెట్టడాన్ని పట్ల యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలో ఎస్వీ హొటల్లో సామాజిక


ఆర్యవైశ్య వ్యాపార సీనియర్ సిటిజన్ అఖిలపక్ష రాజకీయ పార్టీల తో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించడం జరిగింది ఇట్టి సమావేశానికి ఆర్యవైశ్య నాయకులు మంచికంటి క ృష?మూర్తి రాచమల్ల రమేష్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కార్యక్రమానికి పిసిసి ప్రధాన కార్యదర్శి పోత్నక్ ప్రమోద్ కుమార్ మాజీ మున్సిపల్ చైర్మన్ బర్రె జహంగీర్ దళిత ఐక్యవేదిక జిల్లా అధ్యక్షులు బట్టు రామచంద్రయ్య సిపిఎం పట్టణ కార్యదర్శి మాయ క ృష? పాల్గొని మాట్లాడుతూ గత


యూపీఏ ప్రభుత్వం గ్రామీణ ప్రాంత ప్రజల కొరకు ప్రతిరోజు పని దొరికే విధంగా గ్రామాలలోనే పనిచేసుకునేటట్లుగా మహాత్మ గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం తీసుకొని వచ్చి గ్రామాలలో తండాలలో గూడాలలో అక్కడి ప్రజలు అక్కడనే పని చేసుకుని జీవనం కొనసాగేటట్లుగా మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి పథకం పేరు మార్చాలని నరేంద్ర మోడీ కేంద్ర ప్రభుత్వం పార్లమెంటులో తీర్మానాన్ని ప్రవేశపెట్టడం నిరసిస్తూ జాతిపిత మహాత్మా గాంధీ గారి పేరును తొలగించడం విరమించుకోవాలని యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలో నిర్వహించిన రౌండ్ టేబుల్ సమావేశం తీర్మానించడం జరిగింది అదేవిధంగా మహాత్మా గాంధీ గారి పేరు తొలగించినట్లయితే అంచలవారిగా ఉద్యమాన్ని గ్రామస్థాయి నుండి దేశ స్థాయి వరకు సామాజిక ఆర్యవైశ్య వ్యాపార సీనియర్ సిటిజన్ అఖిలపక్ష రాజకీయ పార్టీలతో ఉద్యమం చేపడుతామని అన్నారు సమావేశంలో తీర్మానాలు మహాత్మా గాంధీ రాజకీయ పార్టీ నేతకాదు, జాతిపిత ప్రపంచ శాంతి దూత, శాంతి అహింసా సిద్ధాంతమే మహాత్మా గాంధీ జిల్లా కలెక్టర్లకు వినతి పత్రాలు, గాంధీ విగ్రహాల వద్ద సామాజిక ఆర్యవైశ్య వ్యాపార సీనియర్ సిటిజన్ రాజకీయ పార్టీ నేతలతో దేశ రాష్ట్ర స్థాయిలో ఉద్యమాన్ని నిర్మాణం చేపట్టడం, పోస్టు కార్డు ఉద్యమం, సంతకాల సేకరణతో పాటు రాష్ట్ర గవర్నర్ కు రాష్ట్రపతికి పంపాలని తీర్మానం చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో ప్రముఖ వ్యాపార వేత్త దిడ్డికాడి నర్సింగ్ రావు కూరెళ్ళ జనార్ధన్ రిటైర్డ్ ప్రిన్సిపాల్ సోమచంద్రగుప్త వాసవి క్లబ్ అధ్యక్షులు బిజ్జాల మహేష్ ప్రముఖ జర్నలిస్ట్ చొల్లేటి గోవర్ధన చారి ,సేవాదల్ రాష్ట్ర కార్యదర్శి పిట్టల బాలరాజ్ పట్టణ అధ్యక్షులు డాకూరి ప్రకాష్ ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు వనం రాజు బెల్దే ఆనంద్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ రంగా క ృష? ఎండి అతార్ హనుమంతరావు బచ్చు నాగేందర్ గుప్తా బీసీ సంఘం జిల్లా అధ్యక్షులు కొత్త నరసింహస్వామి రిటైర్డ్ ఉద్యోగస్తులు క ృషా?రెడ్డి సత్యనారాయణ తదితరులు పాల్గొనడం జరిగిందిలి

# మూడవ విడత పంచాయతీ ఎన్నికలు ప్రశాంతం... జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

**●మూడవ విడత పోలింగ్ 85.66 శాతం నమోదు**

జనసముద్రం న్యూస్ : డిసెంబర్ 17 ( పెద్దపల్లి జిల్లా ఇంచార్జ్)





జిల్లాలో నిర్వహించిన మూడవ విడత గ్రామ పంచాయతీ ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించినట్లు జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తెలిపారు. బుధవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మూడవ విడత పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో ఓదెల మండలం కొలనూరు జెడ్పీహెచ్ఎస్, పెద్దపల్లి మండలం పెద్ద కల్వల మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాల లో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ మూడవ విడత 85 గ్రామ పంచాయతీలకు, 636 వార్డులకు నిర్వహించిన పోలింగ్ లో 85.66 % మంది తమ ఓటు హక్కును సద్వినియోగం చేసుకున్నారని అన్నారు. ఉదయం 9 గంటల వరకు 22.50%, 11 గంటలకు 57.21%, 1 గంట వరకు 82.34% పోలింగ్ నమోదైందని, ఒంటి గంట వరకు పోలింగ్ కేంద్రాలకు చేరుకున్న ఓటర్లకు టోకెన్ అందించి ఓటు హక్కు వినియోగించుకునే అవకాశం కల్పించామని, వారితో కలిపి మొత్తం పెద్దపల్లి జిల్లాలో మూడవ విడత 85.66% పోలింగ్ నమోదైందని అన్నారు. మూడవ విడత పోలింగ్ నిర్వహించిన పెద్దపల్లి మండలంలో 86.39%, సుల్తానాబాద్ మండలంలో 86.51 శాతం, ఎలిగేడు మండలంలో 83.73%, ఓదెల మండలంలో 84.70% పోలింగ్ నమోదైందని, మొత్తం లక్షా 42 వేల 548 మంది ఓటర్లకు గాను లక్షా 22 వేల 111 మంది ఓటర్లు తమ ఓటు హక్కును సద్వినియోగం చేసుకున్నారని కలెక్టర్ పేర్కొన్నారు. అంతకుముందు జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష పంచాయతీ ఎన్నికల మూడవ విడత పోలింగ్ సందర్భంగా ఓదెల మండలం కొలనూరు జడ్పీహెచ్ఎస్, పెద్దపల్లి మండలం పెద్ద కల్వల మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాల లో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాలను సందర్శించి పోలింగ్ సరళిని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ వెంట ఏసీపీ గజ్జి క ృష?, ఆర్వో లు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# పంట వ్యర్థాలను తగలబెట్టకూడదు భూసారాన్ని కాపాడుకోవాలి

**●రైతులందరూ పంట వ్యర్థాలను తగలబెట్టబోమని ప్రతిజ్ఞ**

**●వైల్డ్ లైఫ్ సొసైటీ ప్రతినిధి శ్యామ్ సుందర్ శర్మ**

ఎల్కతుర్తి డిసెంబర్ 17(జనసముద్రం)




హనుమకొండ జిల్లా, ఎల్కతుర్తి మండలం, దండేపల్లి గ్రామంలో బుధవారం పర్యావరణ పరిరక్షణ ఐక్య వేదిక ఓరుగల్లు వైల్డ్ సొసైటీ జనవిజ్ఞాన వేదిక వరంగల్ ఆధ్వర్యంలో రైతుల కోసం ప్రత్యేక అవగాహన సదస్సును నిర్వహించారు. పంట వ్యర్థాలను తగలబెట్టకూడదు భూసారాన్ని కాపాడుకోవాలి అనే అంశంపై జరిగిన ఈ కార్యక్రమంలో సుమారు 100 మంది రైతులు పాల్గొన్నారు.


ఈ సదస్సులో పర్యావరణ పరిరక్షణ ఐక్య వేదిక ప్రతినిధులు కాజీపేట పురుషోత్తం, శ్రవణ్ కుమార్, మరియు ఓరుగల్లు వైల్డ్ లైఫ్ సొసైటీ ప్రతినిధి శ్యామ్ సుందర్ శర్మ మాట్లాడుతూ.. రైతులు పంట కోతల అనంతరం మిగిలిన వ్యర్థాలను కాల్చడం వల్ల కలిగే నష్టాలను వివరించారు. భూమిలో ఉండే మిత్ర పురుగులు, వానపాములు చనిపోయి భూసారం దెబ్బతింటుందని తెలిపారు.

ఎస్.ఆర్ యూనివర్సిటీ అగ్రికల్చర్ డిపార్ట్మెంట్ అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ భార్గవి మాట్లాడుతూ.. పంట వ్యర్థాలను కాల్చకుండా భూమిలోనే కలియదున్నడం ద్వారా, అవి కుళ్లి ఎరువుగా మారి పంట దిగుబడిని పెంచుతాయని శాస్త్రీయంగా వివరించారు.జన విజ్ఞాన వేదిక ప్రతినిధి శ్రీనివాస్ మాట్లాడుతూ.. పర్యావరణాన్ని కాపాడుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని, కాలుష్యం వల్ల కలిగే అనర్థాలను రైతులు గుర్తించాలని కోరారు.

ఈ కార్యక్రమంలో ఆదర్శ రైతు అన్నారావు, షేక్ హుస్సేన్,రాజు తాడగిరి మరియు ఇతర గ్రామ పెద్దలు, రైతులు పాల్గొన్నారు. చివరగా రైతులందరూ పంట వ్యర్థాలను తగలబెట్టబోమని ప్రతిజ్ఞ చేశారు.

# కాలుష్యంతో కలవర పడుతున్న జన్నారం పట్టణ కేంద్రం

ఖానాపూర్ నియోజకవర్గ జన సముద్రం న్యూస్ డిసెంబర్ 17



ఖానాపూర్ నియోజకవర్గం లోని జన్నారం మండలం ప్రధాన పట్టణ కేంద్రమైన పొనకల్ జాతీయ రహదారి కాలుష్యంతో ప్రజలు కలవర పడుతున్నారు. స్థానిక ప్రజలు అంటున్నారు. భారీ వాహనాల రాకపోకలతో దుమ్ము ధూళి విపరీతంగా చెలరేగడంతో జాతీయ రహదారిని ఆనుకొని ఉన్న దుకాణదారులు చిరు వ్యాపారస్తులు వాహనదారులు .దగ్గు దమ్ము ఇతర అనారోగ్య సమస్యలతో తీవ్ర ఇబ్బందులు పడుతూ ఆందోళన చెందుతున్నారు.డిసెంబర్ నెలలోనే ఇలా ఉంటే రాబోవు ఎండాకాలంలో పరిస్థితి మరి ఇంకెంత దారుణంగా ఉంటుందో అని వాపోతున్నారు దుమ్ము దూలిని నియంత్రించడానికి ఉదయం సాయంత్రం వేళలో జాతీయ రహదారి మీద మట్టి చేర్చకుండా నీటి ద్వారా తొలగించడం వల్ల కొంత ఉపశమనం లభిస్తుందని స్థానిక పట్టణ ప్రజలు కోరుతున్నారు

# తెలంగాణ రాష్ట్ర గంగపుత్ర యువజన సంఘం ఉపాధ్యక్షుడిగా పూస సాయిచరణ్ నియామక పత్రం అందజేస్తున్న రాష్ట్ర గంగపుత్ర అధ్యక్షులు గడప శ్రీహరి

జన సముద్రం న్యూస్ యాదాద్రి భువనగిరి జిల్లా:





తెలంగాణ ప్రదేశ్ గంగపుత్ర రాష్ట్ర యువజన సంఘానికి ఉపాధ్యక్షునిగా భువనగిరి పట్టణానికి చెందిన పూస సాయిచరణ్ గారిని తెలంగాణ రాష్ట్ర గంగపుత్ర సంఘం అధ్యక్షులు గడప శ్రీహరి నియామక పత్రం అందజేయడం జరిగింది ఈసందర్భంగా నూతనంగా నియామకమైన రాష్ట్ర గంగపుత్ర యువజన సంఘం ఉపాధ్యక్షుడు పూస సాయి చరణ్ మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా గంగపుత్రుల సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం వద్దకు తీసుకువెళ్లి పరిష్కార దిశగా పనిచేస్తానని మరి ముఖ్యంగా గంగపుత్ర సంఘ లో ఉన్న సభ్యులందరికీ ఐడెంటి కార్డులతో పాటు హెల్త్ కార్డులు మరియు ఇన్సూరెన్స్ పథకం అమలైతట్టు క ృషి చేస్తానని గంగపుత్ర యువజన సంఘాన్ని మరింత బలోపేతం చేసి రాబోయే యువతరాన్ని కూడా గంగపుత్ర కుల వ ృత్తులపై సెమినార్ క్లాసులను నిర్వహిస్తామని అన్నారు నా నియామకానికి సహకరించిన రాష్ట్ర అధ్యక్షులు గడప శ్రీహరి గారికి ప్రత్యేకంగా అభినందనలు తెలియజేయడం జరిగింది

# కాంగ్రెస్ పార్టీ లో చేరిన కొత్త పేట సర్పంచ్ దినేష్ నాయక్ పవార్

ఖానాపూర్ నియోజకవర్గం జన సముద్రం న్యూస్ డిసెంబర్ 17





జన్నారం మండల కేంద్రంలోని కొత్తపేట గ్రామంలో ఇటీవలే జరిగిన స్థానిక ఎన్నికల్లో సర్పంచ్ గా విజయం సాధించిన పవార్ దినేష్ నాయక్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రజా ప్రభుత్వం చేస్తున్న సంక్షేమ పథకాలకు తోడు ఖానాపూర్ నియోజకవర్గ శాసనసభ్యులు వెడ్మ బొజ్జు పటేల్ నియోజకవర్గాన్ని అన్ని విధాల అభివ ృద్ధి పథంలో నడిపిస్తున్నందుకు ఆకర్షితులైన బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు నూతనంగా ఎన్నికైన కొత్తపేట్ సర్పంచ్ పవార్ దినేష్ నాయక్ ఖానాపూర్ ఎమ్మెల్యే, కొత్తపేట గ్రామస్థుల సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగింది. అనంతరం ఎమ్మెల్యే ను గ్రామస్తులు సత్కరించారు. విజయం సాధించిన సర్పంచ్,ఉప సర్పంచ్,కో ఆప్షన్,వార్డు సభ్యులను ఎమ్మెల్యే బొజ్జు పటేల్ శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో కొత్తపేట కాంగ్రెస్ నాయకులు నూతన ఉప సర్పంచ్ సుఖాదేవి - వసంత్ రావు, కో ఆప్షన్ అయబ్ ఖాన్,వార్డు సభ్యులు జాదవ్ రాజేష్,కొడప ఆనంద్ రావు,రాజేష్,కాంగ్రెస్ పార్టీ నాయకులు శ్రీనివాస్,సత్తన్న,జైవంత రావు తిరుపతి,ప్రసాద్,ప్రకాష్, మంగిలాల్,పాండు,కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు,కొత్తపేట గ్రామస్తులు పాల్గొన్నారు

# రిగ్గింగ్ పై నిగ్గు తేల్చండి

- అధికార పార్టీ అండతో ఆర్వో అక్రమాలు
- రీ కౌంటింగ్ చేయించి న్యాయం చేయండి
- గాజీపూర్ భిఆర్ఎస్ పార్టీ మద్దతు దారులు జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఫిర్యాదు

జనసముద్రం న్యూస్ ప్రతినిధి పెద్దేముల్ (డిసెంబర్ 18)



పెద్దేముల్ మండల్ గాజీపూర్ గ్రామం లో ఈ నేల 11 వ తేదిన మొదటి విడత సర్పంచ్ ఎన్నికలలో భగంగా ఎన్నికలు నిర్వహించారు.ఎన్నికల లెక్కింపు ప్రక్రియలో భాగంగా ఆర్వో అధికార పార్టీ అండతో రిగ్గింగ్ కు పాల్పద్దారని గాజీపూర్ బీఆర్ ఎస్ పార్టీ బలపర్చిన అభ్యర్ధి తలారి సుశీల భర్త తలారి వీరప్ప ఆర్వో అధికారిపై జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఫిర్యాదు చేశారు.ఎన్నికాల లెక్కింపు తర్వత బిఆర్ ఎస్ పార్టీ బలపర్చిన అభ్యర్థి సుశీల 53 ఓట్లతో ఒటమి చెందారని ఆర్వో ప్రకటించారు.గాజీపూర్ గ్రామంలి 10 వార్డులకు గాను బీఆర్ ఎస్ పార్టీ మద్దతు ఇచ్చిన అభ్యర్ధులు 326 వోట్ల మెజారిటీ తో గెలుపొందారని తేలిపారు.మిగిలినా 3 వార్డులకు49 వోట్ల మెజారిటీ వచ్చాయను వెళ్ళడించారు. ఆ లెక్కన బై ఆర్ ఎస్ పార్టీ అభ్యర్ధి సుశీల విజయం సాధించాలని ఇందులో ఆర్వో అక్రమాలకు పాల్పడినట్లు అనుమానం కలిగిందన్నారు.అభ్యర్తి సుశీల ఓట్లని మల్లి లెక్కింపు చేయమని ఆర్వోని కోరగా ఉన్నతాధికారులు చేయవొద్దని చెప్పారని తప్పించుకున్నారు.అధికార పార్టీ నాయకుల వొత్తిలతో ఫలితాలను తారు,మారు చేసారని ఆరోపించారు.బిఆర్ ఎస్ పార్టీ అభ్యర్థి సుశీల గెలవకుండా ఆర్వో అధికార పార్టీ నాయకుల వత్తిలతో రిగ్గింగ్ కు యత్నించారని అన్నారు.రిగ్గింగ్ యత్నంలో నిజాలను నిగ్గు తేల్చేందుకు ఆర్వో పై విచారణ చేయించాలని అప్పటివరకు సర్పంచ్ ప్రమాణం స్వీకారం వాయిదా వెయ్యాలని డిమాండ్ చేసారు.ఎన్నికల ఫలితాలను తిరిగి లెక్కించి న్యాయం జరిగేలా చూడాలని కొరారు.

## సిద్ధార్థ ఆసుపత్రిలో విషాదం: ఫిట్స్ వచ్చి కిందపడి భవన నిర్మాణ కార్మికుడు మృతి

చిన్న అవుటపల్లి (గన్నవరం): జనసముద్రం ప్రతినిధి సురేష్





పిన్నమనేని సిద్ధార్థ ఆసుపత్రి ప్రాంగణంలో జరుగుతున్న భవన నిర్మాణ పనుల్లో ప్రమాదం చోటుచేసుకుంది. పనులు నిర్వహిస్తున్న సమయంలో ఒక్కసారిగా ఫిట్స్ (మూర్ఛ వ్యాధి) రావడంతో కిందపడి ఒక భవన నిర్మాణ కార్మికుడు మృతి చెందాడు.

**సంఘటన వివరాలు:**
మృతుడు పెద్ద అవుటపల్లి గ్రామానికి చెందిన కాటూరి రాము (42) సంవత్సరాలు గుర్తించారు. డిసెంబర్ 16, మంగళవారం (నిన్న) సిద్ధార్థ ఆసుపత్రిలో నూతనంగా నిర్మిస్తున్న భవనంపై రాము పనులు చేస్తుండగా, ఒక్కసారిగా మూర్ఛ రావడంతో అదుపుతప్పి కిందపడిపోయారు. తీవ్ర గాయాలైన ఆయన్ను వెంటనే ఆసుపత్రిలోని అత్యవసర విభాగానికి తరలించి చికిత్స అందించినప్పటికీ, ఫలితం లేకపోయింది. పరిస్థితి విషమించడంతో రాము తుదిశ్వాస విడిచారు.

**కుటుంబ సభ్యుల ఆవేదన:**
రాము మృతితో పెద్ద అవుటపల్లి గ్రామంలో విషాద ఛాయలు అలముకున్నాయి. కుటుంబానికి ఆధారమైన వ్యక్తి మరణించడంతో భార్యాపిల్లలు కన్నీరుమున్నీరవుతున్నారు. ఆసుపత్రి వద్దకు చేరుకున్న బంధువులు, తోటి కార్మికులు రాము మృతిపై దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. పోలీసులు ఘటన స్థలానికి చేరుకుని వివరాలు సేకరించి కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## ఉత్సాహంగా జరిగిన అఖిల భారత సర్వోదయ మండల సమావేశాలు

- ఉత్తేజ పరచిన నేతల ప్రసంగాలు
- గాంధీజీ వినోభభావే జయప్రకాష్ నారాయణ ల సేవలను కొనియాడిన నేతలు

జనసముద్రం న్యూస్,సీతానగరం,తూర్పుగోదావరి జిల్లా,(విశాఖ బ్యూరో)






సర్వోదయ అఖిల భారతీయ సర్వోదయ మండల సమావేశాలు తూర్పు గోదావరి జిల్లా సీతానగరం ప్రాంతంలో జరిగాయి,,దేశం నలుమూలల నుంచి వివిధ రాష్ట్రాల నుంచి సర్వోదయ నాయకులు సభ్యులు హాజరయ్యారు,,కార్యక్రమం సందర్భంగా గాంధీ ఆచార్య వినోభాభవే, జయ ప్రకాష్ నారాయణలు దేశానికి చేసిన సేవలను కొనియాడారు,,మరియు వారికి నివాళులు అర్పించారు,,,మహాత్మా గాంధీ అహింస అనే ఆయుధంతో బ్రిటిష్ వారి తూటాలకు భయపడకుండా వారికి ఎదురునిలచి మన దేశానికి స్వాతంత్ర్యం తెచ్చారు అని చెప్పారు,, దేశంలో కమ్యూనిస్టులు నక్సలైట్లు హింసాత్మకంగా రక్తపాతంతో భూ పోరాటాలు చేస్తున్న సమయంలో ఆచార్య వినోభాభవే గాంధీ సూర్తితో ఎలాంటి రక్త పాతం లేకుండా భూదాన్ ఉద్యమం చేసి ప్రభుత్వాల మెడలు వంచి పేద ప్రజలకు రైతులకు భూ పంపిణీ చేయించే విధంగా పోరాటం చేశారు అని చెప్పారు,,కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న కార్పోరేట్ విధానాలను మతోన్మాద విధానాలు ను తప్పు బట్టరూ,,కొందరు సర్వోదయ నాయకులు, సర్వోదయ మండల బలోపేతనికి అస్సాం ఛత్తీస్గఢ్ ఉత్తర ప్రదేశ్ ప్రాంతాలకు చెందిన పలువురు సర్వోదయ విరాళాలు ప్రకటి చారు,, ఈ కార్యక్రమానీ కి పలువురు సర్వోదయ జాతీయ నాయకులు, తో పాటు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి చెందిన నాయకులు రాంబాబు నాయుడు,శ్రీనివాస్ రాజు,లత మేడం ,తదితరులు పాల్గొన్నారు,,విశాఖపట్నం నుంచి రాజు,గిరిధర్, ధన లక్ష్మీ,మరియు మహేంద్ర తదితరులు పాల్గొన్నారు,, ధన లక్ష్మీకి సన్మాన కార్యక్రమము నిర్వహించారు,,

## సీజనల్ వ్యాధుల పైన వైద్య శిబిరం డాక్టర్ ఆర్ శ్రీనివాస్

(జనసముద్రం) (రాజుపాలెం)(మండలం)



కొండమోడు వీరమ్మ కాలనీ నందు డాక్టర్ ఆర్ శ్రీనివాస్ ఆయుష్ వైద్యాధికారి ఆధ్వర్యంలో సీజనల్ వ్యాధుల పైన మరియు ఆరోగ్యం పైన అవగాహన సదస్సు మరియు వైద్య శిబిరము నిర్వహించి చలికాలం కాబట్టి కాచి వడపోసిన నీటిని త్రాగవలెను వ్యక్తిగత పరిశుభ్రత పరిసరాల పరిశుభ్రత వాటి ప్రాముఖ్యత గురించి తెలియపరిచి దోమ కాటు వలన వచ్చే వ్యాధులు ఒకటి మలేరియా రెండు ఫైలేరియా మూడు చికెన్ కన్య 4 డెంగ్యూ 5 సైనూస్లే మొదలగు వ్యాధులు వస్తాయని వాటి నివారణ తెలియపరచి గ్రామస్తులకు కాలనీవాసులకు వైద్య పరీక్షలు నిర్వహించి దినచర్య రుతు చర్య యొక్క ప్రాధాన్యత తెలియపరిచి వాత రోగాలకు దీరకాలిక వ్యాధులకు తరుణ వ్యాధులకు చర్మవ్యాధులకు సీజనల్ వ్యాధులకు మరియు వ్యాధి నిరోధక శక్తి పెంచుకోవడానికి ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి ఆయుష్ మందులను అందరికీ పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో రామ పెద్దలు వెంకటేశ్వర్లు సుగుణమ్మ మస్తానమ్మ ఆంజనేయులు పార్వతి పాల్గొని ఆయుష్ మందులను పంపిణీ. చేయడం జరిగింది .ఆయుష్ సిబ్బంది లక్ష్మీనారాయణ కాంపౌండర్ పాల్గొన్నారు

## అంగన్వాడీ కార్యకర్తలకు 5జి స్మార్ట్ ఫోన్ల పంపిణీ

- పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు

జనసముద్రం న్యూస్ పోలవరం ప్రతినిధి





ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అంగన్వాడీ కార్యకర్తలు మరింత సమర్ధవంతంగా సేవలందించేందుకు, ముఖ్యంగా పోషకాహార లోపం తగ్గించడాన్ని లక్ష్యంగా చేసుకుని 5జి స్మార్ట్ ఫోన్లను అందజేస్తోందని పోలవరం శాసనసభ్యులు చిర్రి బాలరాజు తెలిపారు.ఈ కార్యక్రమంలో భాగంగా బుధవారం బర్రింకలపాడు లోని పోలవరం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో అంగన్వాడీ కార్యకర్తలకు ఎమ్మెల్యే చిర్రి బాలరాజు స్వయంగా 5జి స్మార్ట్ ఫోన్లను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, ఈ స్మార్ట్ ఫోన్ల ద్వారా అంగన్వాడీ కార్యకర్తలు ఫీల్డ్ స్థాయిలో నివేదికలను వేగంగా పంపించగలరని, పోషన్ ట్రాకర్ మరియు డిజిటల్ సమర్ యాప్ల సహాయంతో పిల్లల ఆరోగ్య సమాచారం, పోషకాహార స్థితిని సులభంగా నమోదు చేసి పర్యవేక్షించవచ్చని అన్నారు. దీంతో కార్యకర్తల పనితీరు మరింత మెరుగుపడి, ప్రజలకు అందే సేవల నాణ్యత పెరుగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో సిడిపిఓ, సూపర్వైజర్లు, అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## కన్నుల పండుగగా ధర్మశాస్త్ర అయ్యప్ప స్వామి మహా పడి పూజ

- మాజీ మార్కెట్ కమిటి వైస్ ఛైర్మన్ జితేంధర్ రెడ్డి నివాసంలో అయ్యప్ప స్వామి పడి పూజ
- హాజరైన ఎమ్మెల్సీ ప్రభుత్వ చీఫ్ వీప్ పట్నం మహేందర్ రెడ్డి

జనసముద్రం న్యూస్ ప్రతినిధి పెద్దేముల్ (డిసెంబర్ 18)



పెద్దేముల్ మండల కేంద్రంలో మాజి మార్కెట్ కమిటి వైస్ చైర్మన్ జితేందర్ రెడ్డి నివాసంలో తమ కుమారుడు అభినవ్ రెడ్డి(కన్నె స్వామి)ఆద్వర్యంలో ధర్మశాస్త్ర అయ్యప్ప స్వామి మహా పడి పూజ కార్యక్రమాన్నీ నిర్వహించారు.స్వామి వారికి అభిషేకం మరియు పులాభిషేకం నిర్వహించారు.స్వామి వారిని రంగు,రంగుల పుష్పాలతో అలంకరించారు.స్వామి వారిని పల్లకిలో ఊరేగించారు.శేఖర్ తన బృందంతో భక్తి గీతాలను ఆలపించారు.అనంతరం ధూప దీప నైవేద్యాలు సమర్పించారు.కన్నె స్వామి అభినవ్ రెడ్డి(మణి) స్వామి పదునెట్టంబడి పడిని వెలిగించారు.ఎమ్మెల్సీ ప్రభుత్వ చీఫ్ వీప్ పట్నం మహేందర్ రెడ్డి హాజరై పూజలు నిర్వహించారు.అనంతరం స్వాములకు సద్దిని ఏర్పాటు చేసారు.పూజాకార్యక్రమానికి ఆర్బీఎల్ సీఈఓ బుయ్యని శ్రీనివాస రెడ్డి,తట్టేపల్లి సొసైటీ చైర్మన్ లక్ష్మారెడ్డి, పెద్దేముల్ సొసైటీ చైర్మన్ ద్యావరి విష?వర్ధన్ రెడ్డి, కొట్పల్లి మార్కెట్ కమిటి చైర్మన్ అంజయ్య, వైస్ చైర్మన్ సాయిని నారాయణ్ రెడ్డి,వివిధ పార్టీల నాయకులు,మాలధారణ స్వాములు,సివిల్ స్వాములు,మాత స్వాములు,గ్రామస్తులు తధితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి ప్రభుత్వం అండగా ఉంటుంది : గోడిశాల రామనాథం.

పినపాక, డిసెంబర్ 17,జన సముద్రం న్యూస్.



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, పినపాక మండల కేంద్రంలో విద్యుత్ షార్ట్ సర్క్యూట్ వలన జరిగిన అగ్ని ప్రమాద బాధిత కుటుంబాన్ని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గోడిశాల రామనాథం, పినపాక పంచాయతీ సర్పంచ్ అరిగెల అలివేలు, స్థానిక కాంగ్రెస్ కార్యకర్తలతో కలిసి పరామర్శించడం జరిగింది. ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు గోడిశాల రామనాథం బాధిత కుటుంబానికి నిత్యవసర సరుకులు, వంట పాత్రలు,బియ్యం తదితర సామాగ్రిని వితరణగా అందజేశారు. బాధిత కుటుంబానికి ధైర్యం చెబుతూ కాంగ్రెస్ పార్టీ తరఫున అండగా ఉంటామని కుటుంబ సభ్యులను ఓదార్చారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు గొట్టె ముక్కల స్వతంత్ర రెడ్డి, సర్పంచ్ అరిగెల అలివేలు, యాకూబ్ పాషా, కోడి రెక్కల సాయి, ఆత్మకూరు సతీష్, దస్తగిరి, ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆశా కార్యకర్తలకు చీరల పంపిణీ

పినపాక, డిసెంబర్ 17,జన సముద్రం న్యూస్.




పినపాక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో పనిచేస్తున్న ఆశా కార్యకర్తలకు గురువారం చీరల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పినపాక వైద్యాధికారి డాక్టర్ దుర్గాభవాని హాజరై, ఆశా కార్యకర్తలకు చీరలు అందజేశారు.ఈ సందర్భంగా డాక్టర్ దుర్గాభవాని మాట్లాడుతూ, గ్రామీణ ప్రాంతాల్లో ప్రజారోగ్య సేవల అందింపులో ఆశా కార్యకర్తల పాత్ర ఎంతో కీలకమని అన్నారు. మాతా%--%శిశు సంరక్షణ, టీకాలు, ఆరోగ్య అవగాహన కార్యక్రమాల్లో వారు చేస్తున్న సేవలు అభినందనీయమని పేర్కొన్నారు. ఆశా కార్యకర్తలు ఇదే ఉత్సాహంతో సేవలు కొనసాగించాలని ఆమె ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో పీహెచ్సీ సిబ్బంది, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎస్బిఐ ఆధ్వర్యంలో అన్నదాత మహొత్సవం : బ్యాంక్ మేనేజర్ అనిల్ కుమార్.

పినపాక, డిసెంబర్ 17,జన సముద్రం న్యూస్.





ఎస్బిఐ ఆధ్వర్యంలో అన్నదాత మహొత్సవం కార్యక్రమం నిర్వహిస్తున్నామని ఈ బయ్యారం ఎస్బిఐ బ్యాంక్ మేనేజర్ అనిల్ కుమార్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా గురువారం పినపాక మండలం, బయ్యారం గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద మండలానికి చెందిన ముగ్గురు రైతులైన గంద్రాతి సమ్మయ్య, ముర్వా చించిరెడ్డి, పల్లా లక్ష్మణ్ బాబులను సన్మానించడం జరిగింది. అనంతరం బ్యాంక్ మేనేజర్ మాట్లాడుతూ రైతులు రుణాలను సకాలంలో చెల్లించాలని , ఇటువంటి రైతులకు వడ్డీ రేటు తగ్గే అవకాశం ఉందని తెలిపారు. రైతులకు రుణాలు కూడా కొత్తవి అందజేస్తున్నామని తెలియజేశారు. పూర్తి వివరాలకు ఎస్బిఐ ఈ బయ్యారం ను సంప్రదించవచ్చని తెలిపారు ఈ కార్యక్రమంలో బ్యాంకు ఫీల్డ్ ఆఫీసర్ జీవన్ కుమార్, భవాని ప్రసాద్, విజయ్ బాబు ,సిబ్బంది ముత్తయ్య, రైతులు పాల్గొన్నారు.

# డిఎస్పీని సన్మానించిన బిక్కవోలు షష్టి కమిటి సభ్యులు

**జనసముద్రంన్యూస్:బిక్కవోలు, కర్రిదుర్గారెడ్డి,డిసెంబర్ 17:**
తూర్పుగోదావరిజిల్లా అనపర్తి నియోజికవర్గం బిక్కవోలు లో శ్రీ కూమార సుబ్రహ్మణ్యేశ్వర స్వామి షష్టి మహోత్సవాలు ప్రశాంతంగా, సజావుగా నిర్వహించడంలో పోలీసు శాఖ కీలక పాత్ర పోషించినందుకు రాజమహేంద్రవరం ఈస్ట్ జోన్ డీఎస్పీ శ్రీమతి బి. విద్య కు షష్టి కమిటీ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.ఈ సందరరేగా షష్టి కమిటీ చైర్మన్ పల్లి శ్రీనివాస్ రెడ్డి పాలచర్ల వెంకట



శివప్రసాద్ చౌదరి, ఎంపీపీ తేతలి సుమ, మాజీ ఎంపీపీ బేరా వేణమ్మ,బలభద్రపురం ఎన్డీయే నాయకులు నల్లమిల్లి వెంకటసుబ్బారెడ్డి, ఇతర గ్రామ పెద్దలు కలిసి పోలీస్ స్టేషన్‌ను సందర్శించి డీఎస్పీ మేడంని శాలువాతో సత్కరించి ఘనంగా సన్మానించారు.షష్టి ఉత్సవాల సమయంలో భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా భద్రతా ఏర్పాట్లు చేపట్టినందుకు పోలీసు సిబ్బందిని కమిటీ సభ్యులు ప్రత్యేకంగా అభినందించారు. డీఎస్పీ బి. విద్య మాట్లాడుతూ ప్రజలు, ఆలయకమిటీలు, పోలీసు శాఖ సమన్వయంతోనే ఇలాంటి కార్యక్రమాలు విజయవంతంగా నిర్వహించగలమని తెలిపారు.
ఈ కార్యక్రమంలో అనపర్తి సి.ఐ సుమంత్,బిక్కవోలు ఎసై రవిచంద్రకూమార్ మరియు

# డయల్ యువర్ డిఎం కార్యక్రమం కి విశేష స్పందన

**జనసముద్రంన్యూస్, మాచర్ల, డిసెంబర్ 17**
పల్నాడు జిల్లా మాచర్ల ఏపిఎస్ ఆర్టీసీ డిపో మేనేజర్ బత్తుల వీరాస్వామి బుధవారం ఉదయం 11గం.ల నుండి 12గం.ల వరకు డయల్ యువర్ డిఎం కార్యక్రమం ను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో 33 మంది ప్రయాణీకులు పాల్గొన్నారని డిపో మేనేజర్ తెలిపారు. వారిలో మాచర్ల నుండి కర్నూలు బస్ కోసం 16 మంది కోరగా త్వరలో బస్ ఏర్పాటు చేస్తామని డిఎం సమాధానమిచ్చారు. ఇక కారంపూడి నుండి గురజాల బస్ కోసం 10 మంది కోరగా



మాచర్ల డిపో కి అదనపు బస్సులు ప్రభుత్వం కేటాయించగానే బస్ కేటాయిస్తామని డిఎం సమాధానమిచ్చారు. కంభంపాడు గ్రామంలో ఎక్స్ప్రెస్ బస్ లు రిక్వెస్ట్ స్టాఫ్ క్రింద ఆపాలని ముగ్గురు కోరగా ఇక మీదట కంభంపాడు లో ప్రతి ఎక్స్ప్రెస్ బస్ ఆగేలా చర్యలు తీసుకుంటామని చెప్పారు. మాచర్ల నుండి నర్సరావుపేట కు ఎక్స్ప్రెస్ బస్ నడపాలని ఒకరు కోరగా పై అధికారులకు నివేదించి ఆ తర్వాత ఓకె చేస్తామన్నారు. మాచర్ల నుండి విజయవాడ కి బస్ కోసం ఒకరు కోరగా కొత్త బస్ లు రాగానే కేటాయిస్తాం అని డిఎం అన్నారు. ఫోన్ లో ఆధార్ కార్డు బస్ లో చూపించవచ్చా అని ఒకరు ఫోన్ చేసినట్లుగా వారికి డిజిటల్ ద్వారా కూడా చూపించవచ్చు అని తెలియజేసినట్లు డిఎం బత్తుల వీరాస్వామి తెలిపారు.

# అంతర్రాష్ట్ర ఏటీఎం దొంగ అరెస్ట్

**●అనపర్తి పోలీసుల కీలక విజయము**

**జనసముద్రంన్యూస్:అనపర్తి, కర్రిదుర్గారెడ్డి, డిసెంబర్:17**
ఏటీఎంల ద్వారా అమాయక ప్రజలను మోసగిస్తూ అంతర్రాష్ట్ర స్థాయిలో నేరాలకు పాల్పడుతున్న ఓ దొంగను అనపర్తి పోలీసులు అరెస్ట్ చేసినట్లు అనపర్తి డిఎస్పీ శ్రీమతి బి. విద్య తెలిపారు. ఈ ఘటనకు సంబంధించి కేసు నెంబర్ 222/2025, %దీచీూ% 318(4) సెక్షన్ కింద నమోదు చేసినట్లు ఆమె వెల్లడించారు.డిఎస్పీ వివరాల ప్రకారం, అనపర్తి మండలం కొప్పవరం గ్రామానికి చెందిన సిద్ధబత్తుల ముత్యాలు మార్చి 13, 2025 న అనపర్తిలోని ఎస్‌బీఐ ఏటీఎం వద్ద నగదు విత్‌డ్రా చేస్తుండగా నిందితుడు మాటలతో నమ్మబలికి అతని ఏటీఎం పిన్ కోడ్ తెలుసుకుని కార్డును మార్చి సుమారు



రూ.35,000 నగదును దోచుకున్నాడు.ఈ ఘటనపై బాధితుడు మార్చి 15, 2025 న అనపర్తి పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా, ఎస్ఐ శ్రీను కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. దర్యాప్తులో భాగంగా నిందితుడిని డిసెంబర్ 16, 2025 న అనపర్తిలోని ఎస్‌బీఐ ఏటీఎం వద్ద అరెస్ట్ చేసి ఒక కారును,పలు ఏటిఎం కార్డులును సిజ్ చేసినట్లు పోలీసులు తెలిపారు.
నిందితుడు కందుకూరు ఫణీంద్ర (భూపతి నాయుడు), తండ్రి నాగేశ్వరరావు (లేట్), నెల్లూరు జిల్లా వాసిగా గుర్తించారు. గతంలో నెల్లూరు, విశాఖపట్నం, పల్నాడు, శ్రీకాకుళం జిల్లాలతో పాటు అనపర్తి, అత్తిలి, రాజమండ్రి టౌన్, మండపేట పోలీస్ స్టేషన్ల పరిధిలో కూడా ఇతనిపై అనేక చీటింగ్ కేసులు నమోదై ఉన్నట్లు పోలీసులు తెలిపారు.2017 నుండి 2022 మధ్య కాలంలో పలు క్రిమినల్ కేసుల్లో జైలు శిక్ష అనుభవించినప్పటికీ నిందితుడిలో ఎలాంటి మార్పు రాలేదని డిఎస్పీ తెలిపారు. చదువుకునే రోజుల్లోనే జల్సాలకు అలవాటు పడి, లగ్జరీ జీవితం గడపాలనే ఆశతో అమాయక, చదువురాని ప్రజలను లక్ష్యంగా చేసుకుని ఏటీఎం కార్డులు మార్చి నగదు డ్రా చేసి మోసాలకు పాల్పడేవాడని వెల్లడించారు.
నిందితుడిని కోర్టులో హాజరు పరచి రిమాండ్‌కు తరలించినట్లు పోలీసులు తెలిపారు.
ఈ సందరరేగా డిఎస్పీ విద్య మాట్లాడుతూ, ప్రజలు ఎవరూ కూడా అనుమానాస్పద వ్యక్తులను నమ్మి తమ బ్యాంక్ వివరాలు, ఓటీపీలు, ఏటీఎం పిన్ కోడ్‌లు వెల్లడించవద్దని సూచించారు.

# బిక్కవోలులో ప్రజా దర్బార్ ప్రజల నుంచి 56 అర్జీల స్వీకరణ

**●ప్రజా సమస్యలపై అర్జీలు స్వీకరించిన ఎమ్మెల్యే నల్లమిల్లి,యువ నాయకులు మనోజ్.**

**జనసముద్రంన్యూస్:బిక్కవోలు, కర్రిదుర్గారెడ్డి, డిసెంబర్:17**
తూర్పుగోదావరిజిల్లా అనపర్తి నియోజికవర్గం బిక్కవోలు మండలం ప్రజా సమస్యలను నేరుగా తెలుసుకుని వెంటనే పరిష్కరించాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా దర్బార్ కార్యక్రమం బిక్కవోలు మండలంలో నిర్వహించబడింది. బిక్కవోలు ఎంపీడీఓ కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమంలో అనపర్తి శాసనసభ్యులు నల్లమిల్లి రామకృషా?రెడ్డి ప్రజల నుంచి అర్జీలను స్వీకరించారు.ఈ కార్యక్రమంలో యువ నాయకులు నల్లమిల్లి మనోజ్ రెడ్డి



కూడా పాల్గొన్నారు.ఈ సందరరేగా ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృషా?రెడ్డి మాట్లాడుతూ,గౌరవ ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రజా దర్బార్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని తెలిపారు.అనపర్తి నియోజకవర్గంలోని నాలుగు మండలాల్లో నాలుగు వారాల పాటు ఈ కార్యక్రమం కొనసాగుతుందని చెప్పారు.ఈరోజు నిర్వహించిన ప్రజా దర్బార్‌లో మొత్తం 56 పిర్యాదులు అందాయని తెలిపారు. గత వైసీపీ ప్రభుత్వ హయాంలో రీసర్వే పేరుతో ప్రజలకు ఇబ్బందులు కలిగించడం, నియోజకవర్గంలోని పలు గ్రామాల్లో నకిలీ యిళ్ల పట్టాలు,కొత్త పెన్షన్ల మంజూరు వంటి అంశాలపై ఎక్కువగా ఫిర్యాదులు వచ్చాయని పేర్కొన్నారు. ఈ సమస్యలన్నింటినీ ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి సరిదిద్దేందుకు చర్యలు తీసుకుంటామని భరోసా ఇచ్చారు.ఎన్నికల సమయంలో ఇచ్చిన సూపర్ సిక్స్ హామీలకు అనుగుణంగా, అర్హులైన ప్రతి ఒక్కరికీ యిళ్ల స్థలాలు, కొత్త పెన్షన్లు అందేలా రీసర్వే నిర్వహించి న్యాయం చేస్తామని ఎమ్మెల్యే నల్లమిల్లి స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో అనపర్తి నియోజకవర్గానికి చెందిన కూటమి నాయకులు, బిక్కవోలు మండల అధికారులు పాల్గొన్నారు

# యమపాశంలా మారుతున్న నిర్లక్ష్యం: గన్నవరంలో పోలీసుల మెరుపు తనిఖీలు!

**●హెల్మెట్ లేకపోతే ప్రయాణం ప్రమాదకరం.. త్రిబుల్ రైడింగ్‌పై ఎస్ఐ ప్రేమ్ కుమార్ సీరియస్!**

**గన్నవరం, డిసెంబర్ 17 (జనసముద్రం ప్రతినిధి సురేష్):**
పెరుగుతున్న రోడ్డు ప్రమాదాలు.. గాలిలో కలిసిపోతున్న నిండు ప్రాణాలు.. ఈ మృత్యుఘోషకు అడ్డుకట్ట వేసేందుకు గన్నవరం పోలీసులు రంగంలోకి దిగారు. బుధవారం సాయంత్రం పట్టణంలోని అత్యంత రద్దీ ప్రాంతమైన గాంధీ బొమ్మ సెంటర్ వద్ద ఎస్ఐ ప్రేమ్ కుమార్ నేతృత్వంలో సిబ్బంది ఉరుములేని తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీలతో నిబంధనలు ఉల్లంఘించే వాహనదారుల్లో వణుకు మొదలైంది.



**మృత్యువుతో చెలగాటం వద్దు!**
తనిఖీల సందరరేగా ఎస్ఐ ప్రేమ్ కుమార్ వాహనదారులను హెచ్చరిస్తూ కీలక వ్యాఖ్యలు చేశారు. "రోడ్డుపై మీ నిర్లక్ష్యం మీ కుటుంబానికి తీరని శోకాన్ని మిగులుస్తుంది. హెల్మెట్ అనేది జరిమానా కోసం కాదు, మీ ప్రాణ రక్షణ కోసం" అని స్పష్టం చేశారు. ముఖ్యంగా యువత చేస్తున్న త్రిబుల్ రైడింగ్ మృత్యువును ఆహ్వానించడమేనని, ఇలాంటి విన్యాసాలు చేస్తే వాహనాలను సీజ్ చేస్తామని కఠినంగా హెచ్చరించారు.

**పోలీసుల పంజా:**
రికార్డుల వేట: ప్రతి వాహనాన్ని క్షుణ?ంగా తనిఖీ చేసి, సరైన పత్రాలు లేని వారికి గట్టి వార్నింగ్ ఇచ్చారు.
హెల్మెట్ మస్ట్: హెల్మెట్ ధరించని వారిని ఆపి, రోడ్డు భద్రతా నియమాలపై క్లాస్ తీసుకున్నారు.
నిర్లక్ష్యం వీడండి: వాహన కండిషన్ సరిగ్గా లేకపోయినా, అతివేగంగా వెళ్లినా ఉపేక్షించేది లేదని తేల్చి చెప్పారు.
ఈ మెరుపు తనిఖీల్లో స్థానిక పోలీస్ స్టేషన్ సిబ్బంది పెద్ద సంఖ్యలో పాల్గొని, నిబంధనలు పాటించని వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకున్నారు. రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రజలందరూ పోలీసులకు సహకరించాలని ఎస్ఐ విజ్ఞప్తి చేశారు.

# కృషాజిల్లా, మచిలీపట్నం :


## కృషా జిల్లా గన్నవరంలో 112కేజీల గంజాయి పట్టివేత






**గన్నవరం:జనసముద్రం ప్రతినిధి సురేష్**
బీబీ గూడెం అండర్ పాస్ వద్ద వాహనాల తనిఖీల్లో గంజాయి అక్రమ రవాణాను అడ్డుకున్న పోలీసులు గంజాయిని అక్రమంగా తరలిస్తున్న మహారాష్ట్ర పూణేకు చెందిన దీపక్ అనే వ్యక్తి అరెస్ట్ జిల్లా పోలీస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో కేసు పూర్వాపరాలను వివరించిన జిల్లా ఎస్పీ విద్యాసాగర్ నాయుడుసాధారణ వాహన తనిఖీల్లో గంజాయి అక్రమ రవాణాను అడ్డుకున్నామని తెలిపిన ఎస్పీపెనమలూరులో కూడా గంజాయి ప్యాకెట్లు పార్సిల్ చేస్తున్న ఐదుగురిని అరెస్ట్ చేశామని తెలిపిన ఎస్పీ

# చిరుమామిళ్ళ మధుబాబు కి హార్దిక శుభాకాంక్షలు తెలిపిన షేక్ జానీ భాషా





**జనసముద్రం న్యూస్, మాచర్ల, డిసెంబర్ 17**
పల్నాడు జిల్లా అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ ఛైర్మన్ గా పదవి బాధ్యతలు చేపడుతున్న చిరుమామిళ్ల మధుబాబు కి మాచర్ల పట్టణంలోని పదో వార్డు, 63వ బూత్ ఇంచార్జ్ షేక్ జానీ భాషా శుభాకాంక్షలు తెలియజేశారు.

# పోలవరం నియోజకవర్గంలో ఆరోగ్య మౌలిక వసతులకు భారీ ఊతం

**75 ఆరోగ్య కేంద్రాలకు రూ.20 కోట్ల కేటాయింపు**

**జనసముద్రం న్యూస్ పోలవరం ప్రతినిధి ఎమ్మెల్యే**
పోలవరం నియోజకవర్గ పరిధిలోని ఏడు మండలాలలో ఉన్న 75 ఆరోగ్య కేంద్రాలకు ప్రభుత్వం మరియు ఆరోగ్యశాఖ సుమారు రూ.20 కోట్ల నిధులు మంజూరు చేయడంపై పోలవరం శాసనసభ్యులు చిర్రి బాలరాజు హర్షం వ్యక్తం చేశారు. బుధవారం జీలుగుమిల్లిలోని జీఆర్‌కే జనసేన



కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు.ప్రజల ఆరోగ్యానికి కూటమి ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని, పేద ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు కూటమి ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తోందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఆరోగ్య రంగంలో జరుగుతున్న అభివృద్ధిని తట్టుకోలేక వైసీపీ నాయకులు అవాస్తవ ఆరోపణలు చేయడం తగదని విమర్శించారు.ఈ కార్యక్రమంలో జనసేన జిల్లా కార్యదర్శి గడ్డమనగా రవికుమార్, మండల ప్రెసిడెంట్ పసుపులేటి రాము, బుట్టాయిగూడెం మండల ప్రెసిడెంట్ బుచ్చిరాజు, జిల్లా సంయుక్త కార్యదర్శి మద్ద తేజ, చిర్రి శ్రీనివాస్, ఎంపీటీసీ నాలి శ్రీనివాస్,కోనా కుమార్, పద్దం వెంకటకృష? తదితరులు పాల్గొన్నారు.

## చిరుమామిళ్ళ మధుబాబు కి అభినందనలు తెలిపిన పెద్ది రాజు.

**జనసముద్రం న్యూస్ పల్నాడు జిల్లా ప్రతినిధి డిసెంబర్ 17**
నూతనంగా పల్నాడు జిల్లా అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్ గా ఎన్నికైన చిరుమామిళ్ల మధు బాబుకి మాచర్ల నియోజకవర్గం దుర్గి మండలం అడిగోప్పల గ్రామ వడ్డెర సామాజిక నాయకుడైన పెద్ది రాజు బుధవారం నాడు నరసరావుపేట లో కలిసి పల్నాడు జిల్లా అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్ గా పదవి బాధ్యతలు స్వీకరిస్తున్న చిరుమామిళ్ల మధుబాబు నీ కలిసి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.



# పేద,బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి సిపిఐ పార్టీ : సిపిఐ పార్టీ జిల్లా కార్యదర్శి కాసా రాంబాబు

●రొంపిచర్లలో ఘనంగా సిపిఐ శత వసంత వేడుకలు

జనసముద్రంన్యూస్, రొంపిచర్ల, డిసెంబర్ 17

పేద, బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి సిపిఐ పార్టీ అని సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి కాసా రాంబాబు అన్నారు. పల్నాడు జిల్లా లో మండల కేంద్రమైన రొంపిచర్లలో బుధవారం సిపిఐ మండల శాఖ ఆధ్వర్యంలో సిపిఐ శతవసంత వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందరరేగా స్థానిక చెరువుకట్ట సెంటర్ లో ఏర్పాటు చేసిన శత వసంతాల వేడుకల్లో సిపిఐ జెండాను సిపిఐ మండల సీనియర్ నాయకులు తానం ముత్తయ్య ఎగురవేశారు. ఈ సందరరేగా సిపిఐ జిందాబాద్, జోహార్ అమరవీరులకు అంటూ సిపిఐ నాయకులు, కార్యకర్తలు నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి కాసా రాంబాబు మాట్లాడుతూ.. ఈ దేశ చరిత్రలో వంద




సంవత్సరాలు పూర్తి చేసుకున్న ఏకైక పార్టీ సిపిఐ అని అన్నారు. భారత స్వాతంత్ర్య ఉద్యమంలో పాల్గొని సంపూర? స్వాతంత్ర్యం కోసం ఉద్యమించిన పార్టీ సిపిఐ అని అన్నారు. కార్మిక, కర్షకుల సమస్యలపై ఉద్యమించి, రైతుల పండించిన పంటలకు గిట్టుబాటు ధరలు కల్పించి, కార్మికుల హక్కుల సాధన కోసం క ృషి చేసిందని అన్నారు. దున్నే వాడికే భూమి అని నినదించి,పేద, బడుగు వర్గాల ప్రజలకు ఇళ్ళ స్థలాల పంపిణీలో సిపిఐ కీలక పాత్ర పోషిస్తుందని అన్నారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం జరిగిన



ఉద్యమాలలో ఎందరో సిపిఐ నాయకులు, కార్యకర్తలు ప్రాణాలు అర్పించారని అన్నారు. అమరులైన సిపిఐ నాయకులను స్మరించుకుంటూ ఈ నెల 22న నరసరావుపేటలో గల సిపిఐ కార్యాలయంలో సిపిఐ శత వసంతాల వేడుకలు జరుగుతున్నాయని అన్నారు. ఈ వేడుకల్లో సిపిఐ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో సిపిఐ ఏరియా కార్యదర్శి చక్రవరం సత్యనారాయణరాజు, సిపిఐ జిల్లా నాయకులు ఉప్పలపాటి రంగయ్య, సిపిఐ మండల సహాయ కార్యదర్శి జమ్ములమూడి వెంకటేశ్వర్లు, సిపిఐ మండల నాయకులు ముప్పూరి మధుసూదనరావు, పిడెం హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

# ఒంటిమిట్ట-సిద్ధవటం మండలాలు కడప జిల్లాలోనే కొనసాగాలి

●లేదంటే రాజంపేటను జిల్లా కేంద్రంగా ప్రకటించాలి : జేఏసీ డిమాండ్

ఒంటిమిట్ట, జనసముద్రం న్యూస్, డిసెంబర్ 17:

ఒంటిమిట్ట, సిద్ధవటం మండలాలను కడప జిల్లాలోనే కొనసాగించాలని, అది సాధ్యంకాని పక్షంలో రాజంపేటను జిల్లా కేంద్రంగా ప్రకటించాలని డిమాండ్ చేస్తూ ఒంటిమిట్ట జేఏసీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న రిలే నిరాహార దీక్ష బుధవారం నాటికి 12వ రోజుకు చేరింది జేఏసీ సభ్యులు లాయర్ రామదాసు, పాటూరి గంగిరెడ్డి ఆధ్వర్యంలో ఈ దీక్ష కొనసాగుతోంది. జిల్లా పునర్విభజన నేపథ్యంలో ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను ప్రభుత్వం ద ృష్టికి తీసుకెళ్లడమే ఈ ఉద్యమ లక్ష్యమని వారు తెలిపారు.ఒంటిమిట్ట మండలంలోని పెన్న పేరూరు, తప్పట వారిపల్లి, నరసన్నగారిపల్లి, గొల్లపల్లి, దర్శిపల్లి




గ్రామాలకు చెందిన రైతులు, విద్యావంతులు రిలే నిరాహార దీక్షలో పాల్గొని తమ సంఘీభావాన్ని ప్రకటించారు.

ఈ కార్యక్రమానికి మండల అధ్యక్షుడు గజ్జల నరసింహారెడ్డి, క్లాస్ వన్ కాంట్రాక్టర్ ఎస్.వి. రమణ,ఈశ్వరయ్య, బీసీ సెల్ నాయకులు మేనిగా వెంకటరమణ, బొబ్బిలి రాయుడు, ఆలూరి వెంకటసుబ్బయ్య, షేక్ అజ్మతుల్లా, కట్ట సుబ్బరాయుడు, కట్ట యానాదయ్య, రోశయ్య, కత్తి చంద్రతో పాటు వివిధ రాజకీయ పార్టీల నాయకులు హాజరై దీక్షకు మద్దతు తెలిపారు ఈ సందరరేగా మాట్లాడుతూ, రాయచోటి జిల్లా కేంద్రంగా ఏర్పాటు చేస్తే ఒంటిమిట్ట, సిద్ధవటం మండల ప్రజలు జిల్లా కేంద్రానికి వెళ్లేందుకు సుమారు 102 కిలోమీటర్ల



దూరం ప్రయాణించాల్సి వస్తుందని తెలిపారు. ఇది ప్రజలకు తీవ్ర ఇబ్బందులు కలిగిస్తుందని, గతంలో మాదిరిగానే ఈ రెండు మండలాలను కడప జిల్లాలోనే కొనసాగించాలని డిమాండ్ చేశారు.ఈ విషయంపై జిల్లా కలెక్టర్ స్పందించి, ఒంటిమిట్ట%--%సిద్ధవటం మండల ప్రజల సమస్యలను ప్రభుత్వం ద ృష్టికి తీసుకెళ్లాలని నాయకులు కోరారు. ప్రజల ఇబ్బందులను గమనించి ప్రభుత్వం తమకు అనుకూలంగా నిరయం తీసుకుంటుందని ఆశాభావం వ్యక్తం చేశారు ప్రభుత్వం తక్షణమే స్పందించకపోతే ఉద్యమాన్ని మరింత ఉధ ృతం చేస్తామని జేఏసీ నాయకులు హెచ్చరించారు.

# వాసవి క్లబ్ అధ్యక్షులుగా చుండూరు సత్యనారాయణ ఏకగ్రీవం

జనసముద్రంన్యూస్,, మాచర్ల టౌన్, డిసెంబర్ 17

వాసవి క్లబ్ మాచర్ల చెన్నకేశవ అధ్యక్షులుగా మాచర్ల పట్టణానికి చెందిన చుండూరు సత్యనారాయణ ను బుధవారం సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. స్థానిక వాసవి క్లబ్ కార్యాలయంలో నూతన కమిటీ ఎన్నిక జరిగింది. అధ్యక్షులుగా చుండూరు సత్యనారాయణ, ప్రధాన కార్యదర్శిగా బొచ్చు రాజకుమార్, కోశాధికారిగా బత్తుల



వీరబ్రహ్మం ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నూతనంగా ఎన్నికైన సభ్యులకు వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ డిస్టిక్ 204ఏ గవర్నర్ సూరే వెంకట కోటిలింగం నియామక పత్రం అందజేశారు. ఈ సందరరేగా కమిటీ సభ్యులు మాట్లాడుతూ.. వాసవి క్లబ్ సేవా కార్యక్రమాలను మరింత విస్త ృత పరుస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ రీజనల్ ఛైర్మన్ ఓరుగంటి చెన్నకేశవరావు, జోన్ ఛైర్మన్ భవనారి సత్యనారాయణ, ముప్పవరపు చిన్న ఆదినారాయణ, రిటైర్డ్ ఎల్ఐసి డివో బిక్షాల నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# జీహెచ్ఎంసీ ఆ వివరాలు 24గంటల్లో అందుబాటులో ఉంచాలి: హైకోర్టు ఆదేశం

హైదరాబాద్: జీహెచ్ఎంసీ డివిజన్ల పునర్విభజనకు సంబంధించిన జనాభా వివరాలు, అధికారిక మ్యాప్‌ను డివిజన్ల వారీగా అధికారిక వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంచాలని హైకోర్టు ఆదేశాలు జారీ చేసింది. 24 గంటల్లో ఈ వివరాలను అందుబాటులో ఉంచాలని జీహెచ్ఎంసీ అధికారులను ఆదేశించింది. అభ్యంతరాల స్వీకరణను ఆ తర్వాత రెండు రోజుల పాటు స్వీకరించాలని ఆదేశించింది. లంగర్ హౌజ్, శాలిబండ డివిజన్ల పునర్విభజన సరిగ్గా జరగలేదంటూ దాఖలైన పిటిషన్లపై జస్టిస్ బి.విజయ్‌సేన్ రెడ్డి విచారణ చేపట్టారు. పిటిషనర్ల తరఫున సీనియర్ న్యాయవాదులు ఎల్.రవిచందర్, ప్రభాకర్ వాదనలు వినిపించారు.

భౌగోళిక సరిహద్దులను పరిగణనలోకి తీసుకోకుండా డివిజన్లను పునర్విభజించారని, ఒక డివిజన్ దాని పక్కనున్న మరో డివిజన్ మధ్య జనాభా తేడా 10శాతానికంటే ఎక్కువ ఉండొద్దన్న నిబంధనను పట్టించుకోలేదన్నారు. డివిజన్లకు సంబంధించిన మ్యాప్‌ను కూడా ఇవ్వడంలేదని కోర్టు దృష్టికి తెచ్చారు. ఈ




వివరాలేవీ లేకుండా ప్రజలు అభ్యంతరాలను ఎలా చెబుతారన్నారు. డివిజన్ల పునర్విభజనపై స్టే ఇవ్వాలని కోరారు. జీహెచ్ఎంసీ తరఫున అడ్వకేట్ జనరల్ సుదర్శన్ రెడ్డి వాదనలు వినిపించారు. పరిపాలనా సౌలభ్యం కోసమే జీహెచ్ఎంసీని విస్తరించాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకున్నట్లు కోర్టుకు తెలిపారు. అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలో ఉన్న డివిజన్లు ఇతర నియోజకవర్గాల్లోకి వెళ్లకుండా పునర్విభజన చేసినట్లు ఏజీ తెలిపారు. నిబంధనల మేరకే డివిజన్ల పునర్విభజన చేశామన్నారు. జనాభా, మ్యాప్‌ల వివరాలు అధికారుల వద్ద ఉన్నా.. పరిపాలన దృష్ట్యా వాటిని అధికారిక వెబ్ సైట్‌లో ఉంచలేదన్నారు. వివరాలు లేకపోతే ప్రజలు అభ్యంతరాలు ఎలా చెబుతారని, అధికారులు ఇవ్వకపోతే పిటిషనర్లు వాటిని ఎక్కడి నుంచి తెచ్చుకుంటారని ఏజీని హైకోర్టు ప్రశ్నించింది. డిసెంబర్ 31 లోపు డివిజన్లకు సంబంధించిన జనాభాను సర్దుబాటు చేయాలని కేంద్రం గడువు విధించిందని, ఈ ప్రక్రియ ఆలస్యం కాకుండా ఉండాలంటే పిటిషన్లను కొట్టేయాలని ఏజీ వాదించారు. డివిజన్ల పునర్విభజనలో కోర్టులు జోక్యం చేసుకోరాదని ఏజీ వాదించారు. ఇరువైపులా వాదనలు విన్న హైకోర్టు.. జీహెచ్ఎంసీ డివిజన్ల పునర్విభజనలో జనాభా, మ్యాప్ వివరాలను అధికారిక వెబ్ సైట్‌లో 24గంటల్లోపు అందుబాటులో ఉంచాలని ఆదేశిస్తూ పిటిషన్లపై విచారణ ముగించింది.

# ఘన నివాళులర్పించిన దేవినేని ధర్మతేజ.

టీడీపీ బాలరాజుకు కన్నీటి వీడ్కోలు.

సంతాపం తెలిపిన దేవినేని ధర్మ తేజ

కుందుర్పి డిసెంబర్ 17,జనసముద్రం:

కరా?టక ,రోడ్డు ప్రమాదంలో మరణించిన, టిడిపి కార్యకర్త వెట్టి బాలరాజు అంత్యక్రియలు, తేదీ.17-12- 2025, బుధవారం ఘనంగా జరిగాయి , ఈ సందరరేగా కళ్యాణదుర్గం నియోజకవర్గం శాసనసభ్యులు అమిలినేని సురేంద్ర బాబు గారి సూచనల మేరకు, కళ్యాణదుర్గం నియోజకవర్గం టిడిపి నాయకుడు దేవినేని ధర్మతేజ గారు జంబుగుంపల గ్రామానికి చేరుకొని బాలరాజు భౌతిక కాయంపై పూలమాలవుంచి సంతాపం తెలియజేసారు.వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలుపుతూ. పార్టీ అన్ని విధాల బాధిత కుటుంబానికి అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. కెంచంపల్లి,జంబుగుంపల, కొలిమిపాళ్యం,అప్పాజీపాళ్యం కలిగులిమి ,కుందుర్పి,వెంకటంపల్లి , ఎనుముల దొడ్డి, బసాపురం శీగలపల్లి, మాయదార్లపల్లి, తదితర గ్రామాల నుండి టిడిపి నాయకులు, కార్యకర్తలు ఈ కార్యక్రమంలో పాల్గొని దేశం కార్యకర్త బాలరాజుకు కన్నీటి వీడ్కోల పలికారు.



# పల్లె పల్లెకు ఎమ్మెల్యే చిర్రి అన్న కార్యక్రమానికి విశేష స్పందన.

జనసేన జిల్లా కార్యదర్శి గడ్డ మనగు రవికుమార్.

జన సముద్రం న్యూస్ పోలవరం ప్రతినిధి జిలుగుమిల్లి. న్యూస్ డిసెంబర్ 17

పోలవరం నియోజకవర్గం లో ఎన్నడూ లేని విధంగా ఎమ్మెల్యే చిర్రి పరిపాలన శభాష్ అని గడ్డ మనగు రవికుమార్ అన్నారు. బుధవారం విలేకరులతో మాట్లాడిన ఆయన కూటమి ప్రభుత్వం సారధ్యంలో ఎమ్మెల్యే చిర్రి బాలరాజు నియోజకవర్గాన్ని అభివ ృద్ధి పథంలో ఉరకలు పెట్టిస్తున్నారన్నారు. ఏళ్ల తరబడిగా ఉన్న రోడ్లు నూతన నిర్మాణాలు చేపడుతూ కొత్త ఒరవడిని స ృష్టిస్తున్నారని తెలిపారు. నియోజకవర్గంలోని కూటమి నాయకులు అందరూ ఎమ్మెల్యే పనితనానికి సహకరించాలని ఆయన కోరారు. రాబోయే రోజుల్లో నియోజకవర్గాన్ని మరింత అభివ ృద్ధి పథంలో తీసుకు వెళ్లడానికి కూటమి పార్టీల నాయకులు కార్యకర్తలు క ృషి చేయాలని ఆయన తెలిపారు.



# విద్యుత్ షాక్ కు గురై యువకుడి మృతి.

పుల్లల చెరువు,డిసెంబర్ 18 జనసముద్రం న్యూస్.

వరి కోత యంత్రం తో వరి పంటను కోస్తూ వరి కోత యంత్రానికి విద్యుత్ తీగలు తగిలి యువకుడు మ ృతి చెందిన సంఘటన మండలంలోని ఇసుకత్రిపురవరం గ్రామ సమీపంలో బుధవారం జరిగింది.ఎస్సై సంపత్ కుమార్ సమాచారం మేరకు..తెలంగాణ రాష్ట్రం,సిద్ధిపేట జిల్లా దుబ్బాక మండలంలోని రాజక్కపేట గ్రామానికి చెందిన కొరివి.యాదగిరి(26)తండ్రి.రాజయ్య అను యువకుడు వరి కోత యంత్రం డ్రైవర్ గా పనిచేస్తూ,ఈ రోజు అనగా బుధవారం ఇసుక త్రిపురవరం గ్రామ సమీపంలోగల ఊట్ల.రామయ్య కు చెందిన పొలంలో వరికోతయంత్రంతో వరి పంటను కోస్తూ ప్రమాదవశాత్తు సదరు వరి కోతయంత్రం కు విద్యుత్ తీగలు తగలడం వలన యాదగిరి విద్యుత్ షాకు గురై మ ృతి చెందినట్లు ఎస్సై సంపత్ కుమార్ తెలిపారు.అతని తల్లిదండ్రులు ఇచ్చే ఫిర్యాదు పై కేసునమోదు చేసి దర్యాప్తు చేపడతామని ఎస్సై సంపత్ కుమార్ తెలిపారు.



# ఆరోగ్యకర సమాజ నిర్మాణానికి క్రీడలే పునాది

బిక్కవోలులో 'సన్సద్ ఖేల్ మహోత్సవ 2025' ప్రారంభించిన ఎమ్మెల్యే నల్లమిల్లి

జనసముద్రంన్యూస్:బిక్కవోలు,



కర్రిదుర్గారెడ్డి, డిసెంబర్:17

ఆరోగ్యకరమైన సమాజ నిర్మాణమే లక్ష్యంగా కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 'సన్సద్ ఖేల్ మహోత్సవ%--%2025' క్రీడా పోటీలను బిక్కవోలు జడ్పీ హైస్కూల్‌లో అనపర్తి శాసనసభ్యులు నల్లమిల్లి రామక ృషా?రెడ్డి ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో తూర్పుగోదావరి జిల్లా బీజేపీ అధ్యక్షులు పిక్కి నాగేంద్ర ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందరరేగా ఎమ్మెల్యే నల్లమిల్లి మాట్లాడుతూ విద్యార్థుల నుంచి పెద్దల వరకు ప్రతి ఒక్కరిలో క్రీడాసూర్తిని నింపి శారీరక ద ృఢత్వం,మానసిక ఉల్లాసాన్ని పెంపొందించడమే ప్రధాని నరేంద్ర మోదీ ఆశయమన్నారు.వికసిత్ భారత్ 2047 లక్ష్యంగా అభివ ృద్ధితో పాటు ఆరోగ్యకర జీవనశైలిప్రక ృతి పరిరక్షణకు ప్రాధాన్యం ఇస్తూ ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టినట్లు తెలిపారు.బీజేపీ ఎంపీలు ప్రాతినిధ్యం వహిస్తున్న నియోజకవర్గాల్లో ఈ క్రీడా కార్యక్రమాలు నిర్వహించబడుతున్నాయని, ప్రతి ఒక్కరూ శారీరక శ్రమను దైనందిన జీవితంలో భాగం చేసుకొని జీవనశైలి వ్యాధులను దూరం పెట్టాలని పిలుపునిచ్చారు. ప్రక ృతి సంరక్షణలోనూ ప్రజల భాగస్వామ్యం అవసరమని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ, తహసీల్దార్,ఏఎంసీ ఛైర్మన్,ఎంపీపీ,ఎంఈఓ, పీడీలు,పీఈటీలు,పాఠశాల హెచ్ఎంలు, అనపర్తి నియోజకవర్గ మరియు బిక్కవోలు మండలం, బిక్కవోలు గ్రామ కూటమి నాయకులు మరియు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# వైయస్ జగన్ ను కలసిన వెన్నా హనుమారెడ్డి

**జనసముద్రం న్యూస్ డిసెంబర్ 17 డిస్టిక్ స్టాఫ్ రిపోర్టర్**

మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డిని స్టేట్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ వెన్నా హనుమాన్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు.
బుధవారం తాడేపల్లిలోని వైసిపి క్యాంపు కార్యాలయంలో వైయస్ జగన్మోహన్ రెడ్డిని వెన్న దంపతులు కలసి కృతజ్ఞతలు తెలిపారు. వైఎస్ఆర్సిపి స్టేట్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ గా అవకాశం కల్పించినందు కు జగన్మోహన్‌రెడ్డి కి వారు ధన్యవాదాలు తెలిపారు.

**ఈ సందర్భంగా జగన్ వారితో మాట్లాడుతూ**

మార్కాపురం నియోజకవర్గం, ప్రకాశం జిల్లాలో పార్టీ అభివృద్ధి కోసం కృషి చేయాలని తెలిపినట్టు వారు




తెలిపారు. పార్టీ కి మీరు చేసిన సేవలను ఎన్నడూ మర్చిపోలేదని, పార్టీ కోసం మీరు చేసిన సేవలు గుర్తున్నాయని చెప్పారని అన్నారు. పార్టీ కోసం నేను చేసిన సేవలను గుర్తించి ఈ అవకాశం కలిపించిన జగన్ మోహన్ రెడ్డికి,పార్టీకి రుణపడి ఉంటానని తెలిపారు.

# బీబీసీపై ట్రంప్ రూ.90వేల కోట్ల దావా

**జనసముద్రం న్యూస్ డిసెంబర్ 17**

అమెరికా అధ్యక్షుడు ట్రంప్ బ్రిటిష్ బ్రాడ్ కాస్టింగ్ కార్పొరేషన్‌ను దివాలా తీయించారని ప్లాన్ చేస్తున్నారు. తాను మాట్లాడిన వీడియోను ట్విస్ట్ చేశారని ఏకంగా రూ. 90వేల కోట్లకు దావా వేశారు. ఇప్పటికే ఆ విషయంలో బీబీసీ క్షమాపణలు చెప్పింది. కారణమైన ఉద్యోగుల్ని తొలగించింది. అయినాసరే ట్రంప్ కు ఇదో ఆదాయవనరుగా కనిపించింది. దావా వేసేశారు.
ఎన్నికల సమయంలో తనపై దుష్ప్రచారం చేశారని, పక్షపాత వైఖరితో వార్తలు రాశారని ట్రంప్ న్యాయవాదులు వాదిస్తున్నారు. ప్రధానంగా అమెరికా ఎన్నికల ఫలితాలను ప్రభావితం చేసేలా బీబీసీ వ్యవహరించిందని వారి ప్రధాన ఆరోపణ. ట్రంప్ తరపు న్యాయవాదులు పంపిన నోటీసుల ప్రకారం.. బీబీసీ తన రిపోర్టింగ్‌లో ట్రంప్‌ను ఒక విలన్‌గా చిత్రీకరించడమే కాకుండా, ఎటువంటి ఆధారాలు లేని ఆరోపణలను నిజాలుగా ప్రచారం చేసిందని పేర్కొన్నారు. . కేవలం బీబీసీ మాత్రమే కాకుండా, మరికొన్ని అంతర్జాతీయ వార్తా సంస్థలపై కూడా ఆయన ఇలాంటి చర్యలకే సిద్ధమవుతున్నట్లు సమాచారం.
ఈ ఆరోపణలను బీబీసీ తోసిపుచ్చింది. తాము ఎప్పుడూ నిష్పాక్షికంగా, అత్యున్నత జర్నలిజం ప్రమాణాలకు కట్టుబడి వార్తలను అందిస్తామని స్పష్టం చేసింది. ఒక




ప్రజాస్వామ్య దేశంలో నాయకుల పనితీరును విశ్లేషించడం , ప్రశ్నించడం మీడియా బాధ్యత అని, ఇందులో ఎటువంటి వ్యక్తిగత ద్వేషం లేదని సంస్థ ప్రతినిధులు పేర్కొంటున్నారు. గతంలో కూడా ట్రంప్ సిఎన్ఎన్ , న్యూయార్క్ టైమ్స్ వంటి సంస్థలపై కోర్టుకు వెళ్లిన దాఖలాలు ఉన్నాయి. అయితే, ఈసారి ఏకంగా రూ. 90 వేల కోట్ల భారీ మొత్తాన్ని డిమాండ్ చేసి ఔరా ట్రంప్ అనిపిస్తున్నారు.

# రిగ్గింగ్ పై నిగ్గు తేల్చండి

- అధికార పార్టీ అండతో ఆర్వో అక్రమాలు
- రీ కౌంటింగ్ చేయించి న్యాయం చేయండి
- గాజీపూర్ భిఆర్ఎస్ పార్టీ మద్దతుదారులు జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఫిర్యాదు

**జనసముద్రం న్యూస్ డిసెంబర్ 17**

పెద్దేముల్ మండల్ గాజీపూర్ గ్రామం లో ఈ నేల 11 వ తేదిన జరిగిన మొదటి విడత సర్పంచ్ ఎన్నికలలో భాగంగా ఎన్నికలు నిర్వహించారు.ఎన్నికల లెక్కింపు ప్రక్రియలో భాగంగా ఆర్వో అధికార పార్టీ అండతో రిగ్గింగ్ కు పాల్పడ్డారని గాజీపూర్ బీఆర్ ఎస్ పార్టీ బలపర్చిన అభ్యర్థి తలారి సుశీల భర్త తలారి వీరప్ప ఆరోపించారు.ఆర్వో అధికారిపై జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఫిర్యాదు చేశారు.ఎన్నికల లెక్కింపు తర్వత బిఆర్ఎస్ పార్టీ బలపర్చిన అభ్యర్థి సుశీల 53 ఓట్లతో ఓటమి చెందారని ఆర్వో ప్రకటించారు.
గాజీపూర్ గ్రామంలో 10 వార్డులకు గాను 7 వార్డ్లో బీఆర్ఎస్ పార్టీ మద్దతు ఇచ్చిన అభ్యర్థులు 326 వోట్ల మెజారిటీ తో గెలుపొందారని తేలిపారు.మిగిలిన 3



వార్డులకు49వోట్ల మెజారిటీ వచ్చాయని వెళ్ళడించారు. ఆ లెక్కన బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి సుశీల విజయం సాధించాలని ఇందులో ఆర్వో అక్రమాలకు పాల్పడినట్లు అనుమానం కలిగిందన్నారు.అభ్యర్తి సుశీల ఓట్లని మల్లి లెక్కింపు చేయమని ఆర్వోని కోరగా ఉన్నతాధికారులుచేయవొద్దనిచెప్పారనితప్పించుకున్నా రు.అధికార పార్టీ నాయకుల వొత్తిలతో ఫలితాలను తారు,మారు చేసారని ఆరోపించారు.బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి సుశీల గెలవకుండా ఆర్వో అధికార పార్టీ నాయకులవత్తిలతో రిగ్గింగ్ కు యత్నించారని అన్నారు. రిగ్గింగ్ యత్నంలో నిజాలను నిగ్గు తేల్చేందుకు ఆర్వో పై విచారణ చేయించాలని అప్పటివరకు సర్పంచ్ ప్రమాణ స్వీకారం వాయిదా వెయ్యాలని డిమాండ్ చేసారు.ఎన్నికల ఫలితాలను తిరిగి లెక్కించి న్యాయం జరిగేలా చూడాలని కొరారు.

# పలు సమస్యల పరిష్కారానికి కేంద్రమంత్రిని కలిసిన ఎమ్మెల్యే మద్దిపాటి.



**జనసముద్రం న్యూస్ డిసెంబర్ 17**
**ఏలూరు జిల్లా , ద్వారకాతిరుమల.**

ఇచ్చిన హామీని నిలబెట్టుకునేందుకు ఢిల్లీకి చేరుకున్న ఎమ్మెల్యే మద్దిపాటి వెంకట రాజు , రాజమండ్రి ఎంపీ దగ్గుబాటి పురందేశ్వరి తో కలిసి బుధవారం ఢిల్లీలో కేంద్ర రవాణా మరియు జాతీయ రహదారుల శాఖ మంత్రి నితిన్ గడ్కరి ని కలిసి జాతీయ రహదారులపై అండర్‌పాస్‌లు మరియు సర్వీస్ రోడ్ల విస్తరణ అంశాలపై చర్చించారు.

1. ఎం. నాగులపల్లి నుంచి ఫ్లైఓవర్ వరకు సర్వీస్ రోడ్డు విస్తరణ
2. పుల్లలపాడు వద్ద అండర్‌పాస్ నిర్మాణం
3. నల్లజర్ల నుంచి శ్రీలక్ష్మి థియేటర్ వరకు సర్వీస్ రోడ్డు విస్తరణ
4. అచ్చినపాలెం నుంచి నల్లజర్ల వరకు సర్వీస్ రోడ్డు విస్తరణ
5. అనంతపల్లి నుంచి టోల్ ప్లాజా వరకు సర్వీస్ రోడ్డు విస్తరణ . ప్రతిపాదనలను మంత్రి దృష్టికి తీసుకెళ్లారు.

ఆయన సానుకూలంగా స్పందించి ఆయా రోడ్డు విస్తరణ పనులపై తక్షణమే ప్రతిపాదనలు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు.
ఈ ప్రయత్నం సఫలీకృతం కావడంలో సహకరించిన రాజమండ్రి ఎంపీ దగ్గుబాటి పురందేశ్వరి కి ఎమ్మెల్యే మద్దిపాటి వెంకట రాజు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అతి త్వరలోనే ఈ పనులు ప్రారంభమవుతాయని ఆయన తెలిపారు.

# కాంగ్రెస్ పార్టీ నుంచి బిఆర్ఎస్ పార్టీలో చేరిన.:మాజీ ఎంపీపీ మాల నర్సింలు.

**శంకర్ పల్లి, ( జనసముద్రం న్యూస్ డిసెంబర్ 17 )**

శంకర్ పల్లి మండలం మాజీ ఎంపీపీ నర్సింలు మహేశ్వరం ఎమ్మెల్యే పట్లోళ్ల సబితా ఇంద్ర రెడ్డి, పట్లోళ్ల కార్తీక్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ నుంచి బిఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండల అభివృద్ధి బిఆర్ఎస్ పార్టీ తోటే సాధ్యమని కాంగ్రెస్ పార్టీలో ఉంటే సరైన గుర్తింపు ఉండదని ప్రజలకు సేవ చేయాలి అంటే అది బిఆర్ఎస్ పార్టీ తోటే సాధ్యమని అన్నారు. సుమారు 24 నెలలు అవుతున్న ఎటువంటి అభివృద్ధి పనులు కూడా జరిగిన దాఖలాలు లేవని అన్నారు. షాది ముబారక్, కల్యాణ లక్ష్మి, సీఎం రిలీఫ్ ఫండ్, గ్రామ గ్రామంలో స్మశాన వాటికలు, ఇంటింటికి మంచినీటి సరఫరా, ప్రతి గ్రామంలో కూడా పల్లె ప్రకృతి వనాలు, క్రీడా ప్రాంగణాలు వంటి అనేకమైన పనులు చేసి గ్రామాన్ని అభివృద్ధి చేసినటువంటి ఘనత మన కెసిఆర్ దేనని



అన్నారు. వచ్చే ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ భారీ మెజార్టీతో ఘనవిజయం సాధిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు గోవర్ధన్ రెడ్డి, శంకర్ పల్లి మండల్ మాజీ ఎంపీపీ ధర్మన్నగారి గోవర్ధన్ రెడ్డి, శశిధర్ రెడ్డి, పార్శి బాలకృష్ణ, బిఆర్ఎస్ పార్టీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# జగన్నాథ్పూర్ ఉపసర్పంచ్ 8వార్డ్ మెంబర్లను జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్ సత్కరించారు




**రాయికల్ జనసముద్రం న్యూస్ డిసెంబర్ 17**

జగిత్యాల జిల్లా రాయికల్ మండలం జగన్నాథ్పూర్ గ్రామపంచాయతీ ఎన్నికల్లో 8మంది వార్డు మెంబర్లు ఏకగ్రీవంగా ఎన్నికై కుర్ర మల్లయ్యను ఉప సర్పంచ్ గా ఎన్ను కున్నారు ఈ సందర్భంగా జగిత్యాల మ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ను జగిత్యాల్ క్యాంప్ కార్యాలయంలో కలసిన జగనాథ్ పూర్ ఉప సర్పంచ్ కుర్ర మల్లయ్య మరియు 8మంది వార్డు సభ్యులు వీరు అందరు ఏకగ్రీవంగా ఏనుకోబడ్డారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే సంజయ్ కుమార్ మాట్లాడుతూ గ్రామ అభివృద్ధికి అన్ని విధాల సహకరిస్తానని మీరందరు గ్రామ అభివృద్ధికి తోడ్పడాలని ఆయన కోరారు ఈ కార్యక్రమంలో బోర్నపల్లి కోల శ్రీనివాస్ అత్రం బీర్ షావ్ బోర్నపల్లి వార్డు మెంబర్లు గ్రామస్తులు పాల్గొన్నారు


# బైకు దొంగలు అరెస్ట్.

**జనసముద్రం న్యూస్ డిసెంబర్ 17 ,ద్వారకాతిరుమల.**

ద్వారకాతిరుమలలో వరుస బైక్ దొంగతనాలకు పాల్పడుతున్న ముగ్గురు వ్యక్తులను ద్వారకాతిరుమల పోలీసులు బుధవారం అరెస్టు చేశారు .నిందితుల నుంచి 12 బైకులను స్వాధీనం చేసుకునే మీడియా ముందు ప్రవేశపెట్టారు.భీమడోలు కు చెందిన ప్రవీణ్ కుమార్ ,శివ నాగు, గొల్లవానితిప్ప గ్రామస్తుడు ఈ చోరీలు చేసినట్లు ఏలూరు డి.ఎస్.పి శ్రావణ్ కుమార్, సి ఐ యు జె విల్సన్ ,ఎస్సై టి .సుధీర్ బాబు తెలిపారు.



# నేత్ర పర్వంగా శ్రీవారి గ్రామోత్సవం.



**జనసముద్రం న్యూస్ డిసెంబర్ 17**
**ఏలూరు జిల్లా ద్వారకాతిరుమల.**

ప్రముఖ పుణ్యక్షేత్రమైన ద్వారకాతిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామి వారి క్షేత్రంలో ధనుర్మాస ఉత్సవాలను పురస్కరించుకొని శ్రీవారి గ్రామోత్సవాలు బుధవారం ప్రారంభమయ్యాయి. అందులో భాగంగా తోళక్క వాహనం పై స్వామివారు, అమ్మవార్లు, గోదాదేవికి ఉదయం నిర్వహించిన గ్రామోత్సవం భక్తులకు నేత్రపర్వంగా ప్రతి ఇంటి ముందు భక్తులు స్వామి వారికి హారతులు పట్టారు. గ్రామోత్సవం అనంతరం ఆలయ ప్రధాన కూడలిలోని విలాస మండపంలో స్వామి, అమ్మవార్లను ఉంచి అర్చకులు పూజలు నిర్వహించారు.

# శ్రీవెంకటేశ్వర థియేటర్ ను తనిఖీ చేసిన గురజాల ఆర్డీవో.



**జనసముద్రం న్యూస్ డిసెంబర్ 17 ,పల్నాడు జిల్లా ప్రతినిధి ,**

మాచర్ల టౌన్ లోని శ్రీవెంకటేశ్వర థియేటర్ ను గురజాల ఆర్డీవో తో కలిసి మాచర్ల ఎమ్మార్వో బి కిరణ్ కుమార్ తనిఖీలు చేశారు. తనిఖీల లో భాగంగా సీటింగ్ కెపాసిటీ , ప్రొజెక్టర్ రూమ్, సౌండ్ సిస్టం ఎక్విప్మెంట్ , పార్కింగ్ ఏరియా , ఫైర్ ఎక్విప్మెంట్ సంబంధించిన అంశాలను కు సంబంధించి తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీ ల లో భాగంగా గురజాల ఆర్డీవో మరియు మాచర్ల ఎమ్మార్వో ఇతర రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

# చిరుమామిళ్ళ మధుబాబు కి శుభాకాంక్షలు తెలియజేసిన మంజుల అంజి



**జనసముద్రం న్యూస్**
**డిసెంబర్ 17, మాచర్ల,**

పల్నాడు జిల్లా అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ ఛైర్మన్ గా పదవి బాధ్యతలు చేపడుతున్న శుభ తరుణం లో చిరుమామిళ్ల మధుబాబు కి మాచర్ల పట్టణ టీడీపీ నాయకులు మంజుల అంజి తన హృదయపూర్వక శు భాకాంక్షలు తెలియజేశారు.

# నిరంతర సేవలకు దక్కిన ప్రతిష్టాత్మక గౌరవం

## - భారతీయ సేవారత్న అవార్డు విజేత డాక్టర్ షేక్ మహబూబ్ వలి

**మార్కాపురం జనసముద్రం న్యూస్ డిసెంబర్ 17**

ప్రకాశం జిల్లా కాంగ్రెస్ పార్టీ మైనార్టీ డిపార్ట్మెంట్ చైర్మన్‌గా, ప్రముఖ సామాజిక సేవకుడిగా విశేష సేవలు అందిస్తున్న డాక్టర్ షేక్ మహబూబ్ వలికి ప్రతిష్టాత్మక భారతీయ సేవారత్న అవార్డు లభించింది.
ఈ అవార్డును 2026 జనవరి 26న గణతంత్ర దినోత్సవం సందర్భంగా రాజస్థాన్ రాజధాని జైపూర్ నగరంలోని రాజస్థాన్ ఇంటర్నేషనల్ సెంటర్లో నిర్వహించనున్న ప్రత్యేక కార్యక్రమంలో వై ఎస్ ఎస్ ఆఫ్ ఇండియా సంస్థ ఆధ్వర్యంలో ఘనంగా ప్రదానం చేయనున్నారు.
డాక్టర్ షేక్ మహబూబ్ వలికి ఇది 111వ జాతీయ స్థాయి అవార్డుగా నిలవనుంది. ప్రస్తుతం ఆయన వై ఎస్ ఎస్ ఆఫ్ ఇండియా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షుడిగా, అలాగే కరప్షన్ ఫ్రీ ఇండియా, సివిల్ పబ్లిక్ వెల్ఫేర్ సర్వీస్ సంస్థల ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షుడిగా కొనసాగుతూ సమాజ సేవలో కీలక పాత్ర పోషిస్తున్నారు.



ప్రజా సంక్షేమం, సామాజిక న్యాయం, అవినీతి నిర్మూలన దిశగా ఆయన చేసిన నిరంతర సేవలకు గుర్తింపుగా ఈ అవార్డును ఎంపిక చేసినట్లు అవార్డు కమిటీ సభ్యులు వెల్లడించారు. ఈ సందర్భంగా పలువురు రాజకీయ, సామాజిక నేతలు డాక్టర్ షేక్ మహబూబ్ వలికి అభినందనలు తెలియజేశారు.

జనసముద్రం
ప్రతి అక్షరం జనం కోసం న్యూస్

# విలేఖరులు కావలెను

http://www.janasamudram.com

జనసముద్రం న్యూస్ పత్రిక లో
పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్
మరియు తెలంగాణ
జిల్లాలు,మండలాల వారీగా
విలేఖరులు కావలెను..



జనసముద్రం
ప్రతి అక్షరం జనం కోసం న్యూస్

సంప్రదించండి..

9494184136